నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 11 జనవరి 2026 పేజీలు 13





## సైబర్ బాధితులకు అండగా

# "సీ-మిత్ర"







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక విప్లవంతోపాటు సైబర్ నేరాలుకూడా కొత్త రూపును సంతరించుకుంటున్నాయి. ఓ.టి.పి.మోసాలు,డిజిటల్ అరెస్టులు,ట్రేడింగ్,ఇన్‌వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ వంటివి ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయాల్లో బాధితులకు అండగా నిలిచి, వారు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళె అవసరం లేకుండా త్వరితగతిన బాధితులకు న్యాయంను అందించేందుకు హైదరాబాద్ పోలీసులు దేశంలోనే తొలిసారిగా ఒక విప్లవాత్మకమైన సరికొత్త అడుగు వేశారు. అదే "సీ- మిత్ర". దీనిద్వారా ఫిర్యాదు చేయడం మొదలుకొని, ఎఫ్.ఐ.ఆర్. నయోదు అయ్యేవరకు అంతా ఇంటినుంచే ప్రక్రియ పూర్తి అవుతుంది. సాంకేతికత ద్వారా పోలీసులే మీ వద్దకు వచ్చే అద్భుతమైన "పర్చువల్" పరిష్కారమిది. సైబర నేర బాధితుల సౌలభ్యంకోసం ఏర్పాటుచేసిన ఒక " వర్చువల్ హెల్ప్ డెస్క్" ఈ సీ-మిత్ర. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే ఫిర్యాదు ప్రక్రియను పూర్తి చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం. సాధారణంగా సైబర్ మోసం జరిగినప్పుడువ బాధితులు "1930" నెంబర్‌కు ఫోన్‌చేసిగాని,జాతీయ సైబర్ పోర్టల్‌లోగాని ఫిర్యాదు చేస్తారు. అయితే ఆతర్వాత ఎఫ్.ఐ.ఆర్. నమోదుకోసం ఖచ్చితంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళాల్సి ఉంటుంది,కాని "సీ-మిత్ర" రాకతో ఇక ఆ అవసరం ఉండదు, సమస్త ఫిర్యాదు ప్రక్రియ ఇంటినుంచే

మిగతా 2లో

## చైనా మాంజాతో పట్టుపడితే చర్యలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: చైనా మాంజాతో పట్టుబడితే చర్యలు తప్పవని హయత్ నగర్ ఎల్బీ నగర్ డీసీపీ అనురాధ హెచ్చరించారు. శనివారం ఏర్పాటు చేసిన ప్రైస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ గాజు పౌడర్ తో తయారుచేసే చైనా మాంజా భూమిలో కరగదని, దానివల్ల మనుషులకు గానీ, పక్షులకు గాని హాని కలుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మాంజాకు దూరంగా ఉండేలా జాగ్రత్తగా గమనించాలని సూచించారు. అదేవిధంగా రోడ్లపై, టెర్రస్‌లపై గాలికి ఎగిరి వచ్చే మాంజాలతో అప్రమత్తంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బైకర్లు బైక్ నడిపేటప్పుడు మెడను తప్పనిసరిగా కవర్ చేయమని చెప్పారు. హెల్మెట్‌తో పాటు మెడ రక్షణ చాలా అవసరం మన భద్రత మన చేతుల్లోనే ఉందని, సురక్షితమైన పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే హైదరాబాద్ సిటీలో చైనా మాంజా వల్ల పలువురికి గాయాలయ్యాయని, గొంతులు తెగి ప్రాణాలపై వచ్చిందని గుర్తుకు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు జాగ్రత్తగా పండుగ జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా కైట్స్ ఎగరేసేవారు చైనామం జాను దూరంగా పెట్టాలని సూచించారు. ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు, కొనుగోలు జరిగినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. అదేవి ధంగా సిటీ నుంచి ప్రజలు పండుగ కోసం సొంత గ్రామాలకు వెళుతుండడంతో రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. ఎందుకోసం తమ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు సూచనలు జారీ జారీ చేసినట్లు చెప్పారు. ఎక్కడ కూడా రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎల్బీనగర్, హయత్ నగర్, నాగోల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారులపై ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### మియాపూర్‌లో రూ. 3 వేల కోట్లకు పైగా విలువైన

## ప్రభుత్వ భూమి స్వాధీనం

- సర్వే నంబర్ 44 లో 15 ఎకరాలకు పైగా భూమిని కాపాడిన హైడ్రా
- తప్పుడు పత్రాలతో కబ్జాకు యత్నించినట్లు అధికారుల నిర్ధారణ
- ఆక్రమణల తొలగింపు.. భూమి చుట్టూ ఫెన్సింగ్, బోర్డు ఏర్పాటు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మియాపూర్‌లోని వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు కాపాడారు. శేరిలింగంపల్లి మండలం,మక్తా మహబూబ్‌పేటలోని సర్వే నంబర్ 44లో ఉన్న సుమారు రూ. 3 వేల కోట్లకు పైగా విలువైన 15 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు.ఈ భూమి కబ్జాకు గురవుతోందని గతంలో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులు అందాయి. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు గతంలో ఐదు ఎకరాలు స్వాధీనం చేసుకుని, చెరువు కట్ట పై నిర్మించిన 18 అక్రమ షెట్టర్లను తొలగించారు. అయితే, ఇదే భూమికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్ జరిగాయని, సంబంధిత సబ్-రిజిస్ట్రార్ సస్పెన్షన్‌కు గురయ్యారనే వార్తల నేపథ్యంలో హైడ్రా అధికారులు మరోసారి విచారణ చేపట్టారు.ఈ విచారణ, సర్వే నెంబర్ 159 కి చెందిన పత్రాలను ఉపయోగించి సర్వే నంబర్ 44 లోని మొత్తం 43 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు నిర్ధారించారు. ఈ క్రమంలో ఎకరంన్నర భూమిని కబ్జా చేసిన ఇమ్రాన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. తాజాగా పూర్తిస్థాయిలో రంగంలోకి దిగిన హైడ్రా, ఆక్రమణలు తొలగించి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఇది ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేసింది.





# ఘనంగా స్లేట్ ది స్కూల్ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : విద్యారంగంలో నూతన వరఒడిని సృష్టించి 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ది స్కూల్ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు లలిత కళాతోరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు విద్య, విలువలు, జీవన నైపుణ్యాల సమన్వయంతో రూపొందించిన మూడు ముఖ్యమైన విభాగాలుగా నిర్వహించారు. మొదటి భాగంగా నర్సరీ నుండి 4వ తరగతి వరకు విద్యార్థులు ప్రదర్శించిన "త్రయోద 'సి'" కార్యక్రమంలో "ఏఐ యుగంలో ఎలా నేర్చుకోవాలి" అనే అంశంపై సాగింది. చిన్నారులు తమ ప్రదర్శనల ద్వారా ఆలోచన శక్తి, సృజనాత్మకత, సహకారం, జిజ్ఞాస వంటి జీవన నైపుణ్యాల ప్రాముఖ్యతను చక్కగా ఆవిష్కరించారు. మూడవ భాగంగా 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు ప్రదర్శించిన "చందమామ -- డిజిటల్ సునామీ" కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డిజిటల్ ప్రపంచ ప్రభావం వాస్తవ జీవితం మధ్య సమతుల్యత ఎంత అవసరమో సంగీతం, నృత్యం, కథన రూపంలో ప్రభావవంతంగా వివరించారు. సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు, విద్యను కేవలం అకాడమిక్ పరిమితుల్లోనే కాకుండా, జీవితానికి సిద్ధం చేసే దిశగా స్లేట్ అనుసరిస్తున్న ప్రత్యేక విద్యా విధానానికి నిదర్శనంగా నిలిచాయని స్లేట్ ది స్కూల్ చైర్మన్ వాసిరెడ్డి అమర్‌నాథ్ పేర్కొన్నారు. విద్య అనేది కేవలం మార్కులకే పరిమితం కాకుండా పిల్లలలో ఆలోచించే శక్తి, విలువలు జీవిత నైపుణ్యాలను పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ ప్రత్యేక స్మరణ కార్యక్రమంలో భాగంగా స్లేట్ స్కూల్ గత 25 ఏళ్ల విద్యా ప్రయాణాన్ని గుర్తు చేస్తూ.. సంస్థ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు, సిబ్బందిని సన్మానించారు .

# కూకట్‌పల్లి పి.ఎన్.ఎం హై స్కూల్ 52వ వార్షికోత్సవ వేడుకలు



కూకట్‌పల్లి మేజర్ న్యూస్: కూకట్‌పల్లి పి.ఎన్.ఎం హై స్కూల్ 52వ వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘున ందన్ రావు , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ శ్రీ సిహెచ్. హనుమంతరావు గ కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. ఎన్.సి.సి విద్యార్థులు అతిథులకు గౌరవ వందనం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో వందేమాతరం గీతం రచించబడిన 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులు అందరూ కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించి



దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో వార్షికోత్సవ వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దాతల పాత్రను అతిథులు ప్రశంసించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి విలువలను అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భక్తుల విశ్వాసం, మన్ననలు పొందే విధంగా నూతన కార్యవర్గం పనిచేయాలి

## నర్సారెడ్డి భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మల్లన్న దేవస్థానం నూతన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 295వ డివిజన్ పరిధిలోని బౌరంపేట్ మల్లన్న దేవస్థానం నూతన కమిటీ సభ్యులు సోమవారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, దేవస్థాన అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని దేవస్థానాన్ని మరింత అభివృద్ధి పరచడంతో పాటు ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సూచించారు. భక్తుల విశ్వాసం, మన్ననను పొందే విధంగా నూతన కార్యవర్గం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పాల్పునూరి పద్మా రెడ్డి, ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింతా మల్లేష్,



సురేందర్ రెడ్డి, యాదిరెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతకింద సురేష్, ఆకుల యాదయ్య, బల్వంత్ రెడ్డి, కుమ్మరి నాగభూషణం, బెమ్మిడి బుచ్చిరెడ్డి, కొమ్ము ప్రశాంత్, మిద్దెల సీతారాం రెడ్డి, కటకం వీరేష్, నవీన్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 54 కుటుంబాలకు ఆర్థిక సహాయం

## చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న 54 మంది లబ్ధిదారులకు రూ.19,61,500/- (పంతొమ్మిది లక్షల అరవై ఒక వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ హమీద్ పటేల్ లతో కలిసి బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరమని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన స్పష్టం చేశారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక చికిత్స పొందుతున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తంలా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రి బిల్లులు చెల్లించలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తోందని, నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు వందలాది కుటుంబాలను జవీ=ఖీ ద్వారా ఆదుకున్నామని గాంధీ గారు తెలిపారు. గతంలో ఉన్న వైద్య బిల్లుల ఆధారంగా ప్రస్తుత ఆర్థిక సహాయం అందుతోందని, ఈ మొత్తాన్ని మరింత పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో కలిసి వినతిపత్రం అందజేస్తామని చెప్పారు. ఆర్థిక సహాయం పెరిగితే పేద ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకు సహకారం అందించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, జిల్లా గణేష్, మారేళ్ల శ్రీనివాస్, చాంద్ పాషా, కావూరి అనిల్, సురేందర్ రెడ్డి, మల్లయ్య, మంజుల, శివ సాగర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాటుపై సమన్వయ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నీట్ పరీక్షల నిర్వహణ సందర్భంగా ముందస్తు సమన్వయ సమావేశంను నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో మే మాసంలో జరుగబోయే నేషనల్ ఏంట్రన్స్ కమ్ ఏలిజిబిలిటీ టెస్ట్ (నీట్) పరీక్ష నిర్వహణ దృష్ట్యా, పరీక్ష కేంద్రాల కేటాయింపుపై ప్రభుత్వ కళాశాలలు,పాఠశాలలను ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో చర్చించారు. ఏన్.టి.ఏ. నియమించిన నోడల్ అధికారి,తహసిల్దార్, ఎస్.హెచ్.ఓ.డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూళ్ళతోకూడిన నలుగురు సభ్యుల ఇన్‌స్పెక్టింగ్ కమిటీ కళాశాలలకను సందర్శించి, అడిట్ సర్టిఫికేట్‌లను సమర్పించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ నేపథ్యంలో అభ్యర్థులకు చేరువగా ఉన్న కళాశాలలను గుర్తించి,కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన,భద్రతా అంశాలను తప్పనిసరిగ్గా పరిగణలోక తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,ఏ.సి.పి. కెవిఆర్ సత్యనారాయణ ,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,ఎన్.టి.ఏ. నియమించిన నోడల్ అధికారులు సవితారాణి,సురేష్ కటోచ్,సునీల్‌కుమార్,తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు,సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ బాధితులకు అండగా 'సీ-మిత్ర"

**మొదటి పేజి తరువాయి** : పూర్తి అయ్యే వెసులుబాటును నగర పోలీసులు నూతనంగా కల్పించారు. చాలా మంది బాధితులకు ఫిర్యాదులో ఏం రాయాలి,ఏ సెక్షన్లు వర్తిస్తాయి,అనే సందేహాలు ఉండేవి. అటువంటి వారికిక "సీ-మిత్ర" బృందమే స్వయంగా ఫోన్‌చేసి,వివరాలు సేకరించి, ఏ.ఐ. సాంకేతికతతో పక్కాగా ఫిర్యాదు డ్రాఫ్టనససిద్ధంచేసి, బాధితులకు పంపిస్తుంది. బాధితులు దాని ప్రింట్ తీసుకుని, సంతకంచేసి, సైబర్ మిత్ర హెల్ప్ డెస్క్,స్టేషన్ హౌజ్ ఆఫీసర్,క్రైమ్ పోలీస్ స్టేషన్,కమీషనర్ ఆఫీస్, బషీర్‌బాగ్,హైదరాబాద్- 500029 అనే అడ్రస్‌కు పోస్ట్ లేదా కొరియర్‌ద్వారా పంపించాలి, అంతేకాదు సైబర్ క్రైమ్ పిఎస్.వద్ద డ్రాప్ బాక్స్ కూడా అందుబాటులో ఉంటుంది. సంతకంచేసిన ఫిర్యాదు కాపీలను అందులో చేయవచ్చు. ఆ ఫిర్యాదుల ఆధారంగా ఎఫ్.ఐ.ఆర్.ను సైబర్ క్రైమ్‌పోలీసులు నమోదు చేస్తారు. హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిల నివసిస్తున్న సైబర్ నేర బాధితులకు మాత్రమే సీ-మిత్ర సేవలను పొందేందుకు తగిన అర్హులని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. ఈ వర్చువల్ హెల్ప్ డెస్క్ ఉదయం 8.00 గంటలనుంచి రాత్రి 8.00 గంటలవరకు అందుబాటులో ఉంటుందని,24 మంది సభ్యులతోకూడిన ప్రత్యేక బృందం,ఏ.ఐ. పరిజ్ఞానంతో బాధితులకు సేవలు అందిస్తుందని ఆయన చెప్పారు. సీ-మిత్ర అధికారిక ల్యాండ్ లైన్ నెంబర్ 040-4189-3111నుంచి మాత్రమే కాల్స్ వస్తాయని, వాట్సాప్‌ద్వారా సమాచారం కేవలం 87126 అనే సిరీస్ నెంబర్లనుంచే వస్తోందని, సి-మిత్ర పేరుతో వచ్చే నకిలీ కాల్స్‌పట్ల అప్రమత్తంగా ఉండాలన, సి-మిత్ర సిబ్బంది ఏప్పుడు ఓ.టి.పి.గాని,డబ్బులుగాని అడుగదని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. సి-మిత్ర కేసును ధర్యాప్తు చేయదు,పోయిన డబ్బును వెనక్కి ఇప్పిస్తామని హామీ ఇవ్వదని, చట్టపరమైన సలహాలుకూడా ఇవ్వదని, కేసు స్టేటస్ తెలుసుకోవాలంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. ఈ సందర్భంగా నగర అదనపు కమీషనర్ ఎం. శ్రీనివాసులు, డి.సి.పి. ఎ. అరవింద్‌బాబు, శివ మారుతి వారి బృందాన్ని నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా వీరికి సహకారించిన ఐ.పి.ఎస్. అధికారులు కారె కిరణ్ ప్రభాకర్, కె. అపూర్వరావు, గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సిహెచ్. రూపేశ్, బి. వేంకటేశ్వర్లు, ఇతర డి.సి.పి.లను, అధికారులను,సిబ్బందినికూడా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# మియాపూర్ డివిజన్ కృషి నగర్ కాలనీ సమస్యలపై కార్పొరేటర్ ఉప్పలపాటికి వినతి



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీ బి బ్లాక్ వాసు లు తమ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి పనులపై శనివారం కార్పొరే టర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ గారు సానుకూలంగా స్పందిస్తూ, కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. అసంపూర్తి యూజీడీ పనులు, సీసీ రోడ్లు పూర్తి చేసి, మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు అనిల్ రెడ్డి, యాదవ రెడ్డి, మహేష్, శరత్ కుమార్, గోపాల్, సందీప్, వికాస్,సాయి రెడ్డి, పరమేశ్, రాములు, ఆది నారాయణ,రాము,కిరణ్, శ్రీనివాస్,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - 37 వసంతాల మధుర జ్ఞాపకాల అపూర్వ కలయిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కూకట్‌పల్లి 10వ తరగతి (198889 బ్యాచ్) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించబడింది. 37 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా వెంకట్ రెడ్డి , విజయలక్ష్మి టీచర్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమ ప్రారంభంలో పరమపదించిన ఉపాధ్యాయులు తోటి స్నేహితుల జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే భావి భారత పౌరులు, దేశానికి పునాదులు. విద్యార్థులను క్రమశిక్షణలో నడిపించడం ఉపాధ్యాయుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆ రోజుల్లో మేము మీకు సక్రమమైన మార్గాన్ని చూపడం వల్లే, ఈ రోజు మీరు మీ పిల్లలను మంచి భవిష్యత్తు వైపు నడిపించగలుగుతున్నారు” అని పేర్కొంటూ, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం
విజయలక్ష్మి టీచర్ మాట్లాడుతూ,
“37 సంవత్సరాల తర్వాత కూడా నన్ను గుర్తుంచుకుని కూకట్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు పిలవడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. ఇది నా జీవితంలో మరపురాని క్షణం” అంటూ పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా తమ పరిచయాలు చేసుకుంటూ, పాఠశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు మరిన్ని నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నిజాంపేట మాజీ కార్పొరేటర్ కొలను శ్రీనివాస్ రెడ్డి, ఎర్రవెల్లి వాసుదేవరావు, రాజేందర్, శ్రీనివాస్, ఇందిర, భానురేఖ, ప్రేమలత, వల్లి, పద్మ, సక్కుబాయి, వెంగళరావు, గోపాలకృష్ణ, జీత్ రాజ్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నటభూషణుడికి నవరస సినీసంగీత సమ్మోహనం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నటభూషణుడు శోభన్‌బాబు, ప్రముఖ సినీ గాయకుడు డా.ఏసుదాసు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కొండూరి భారతి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో 10వ సినీసంగీత విభావరి జరిగింది.కొండూరి రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 15మంది గాయనీ గాయకులతో ఈ పాటల విభావరి జరిగింది. వింజమూరి రేవతి, శ్రీదేవి,మారోజు గోపీచంద్,మేడిచర్ల అపర్ణ, జయప్రకాశ్,రామలక్ష్మమ్మ,అఖిల తదితరులు పాటలు పాడారు.కైలాస శిఖరాన కొలువైన స్వామి, అలామండిపడకే జాబిలి, నిన్ను మరచి పోవాలని, అణువణువున వెలిసిన దేవా ..తదితర పాటలను ఆలపించారు. డా.వంశీరామరాజు ముఖ్యఅతిథిగా హాజరై గాయనీ గాయకులను సత్కరించారు. కొండూరి రవి, కొండూరి రమాదేవి ఈ వేడుకను నిర్వహించారు.రచయిత్రి డా.తెన్నేటి సుధాదేవికి ఘననివాళులు అర్పించారు.

# జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ల బృందం స్టడీ టూర్ ...!

- గుజరాత్‌లో పర్యటిస్తున్న గ్రేటర్ కార్పొరేటర్లు
- సబర్మతి రివర్‌ఫ్రంట్ నమూనాను అధ్యయనం చేసిన జీహెచ్‌ఎంసీ బృందం
- మూసీ నది పునరుజ్జీవనంకు స్ఫూర్తిగా సబర్మతి రివర్‌ఫ్రంట్ నమూనా

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నగర నదీ పరివాహక తీరాన్ని పర్యాటకంగా అభివృద్ధికి ఉత్తమ విధానాలు, నమూనాలను అవ గాహన చేసుకునే ఉద్దేశంతో గ్రేటర్ హైద రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎం సీ) కార్పొరేటర్ల బృందం స్టడీ టూర్ లో భాగంగా గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని సబర్మతి రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టును గురు, శనివారాల్లో సందర్శించింది. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , కార్పొరేటర్ల బృందం పర్యటన కొనసాగింది.
మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన మౌలాలి డివిజన్ కార్పోరేటర్ గున్నాల సునీ త శేఖర్ యాదవ్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజ న్ కార్పోరేటర్ వై.ప్రేమ్ కుమార్, మచ్చబొల్లా రం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ తదితరులు స్టడీ టూర్ కు వెళ్లారు. ఈ సంద ర్భంగా అహ్మ దాబాద్ మున్సిపల్ కార్పొరే షన్ (ఏఎంసీ) ప్రజాపతి విజయ్, సబర్మతి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్‌ఆర్‌ఎఫ్‌డీసీఎల్) ప్రతి నిధులు ప్రాజెక్టు రూపకల్పన, ప్రణాళిక, అమలు విధా నాలను జీహెచ్‌ఎంసీ బృందానికి వివరించా రు. ఒక ప్పుడు నిర్లక్ష్యానికి గురైన సబర్మతి నది పరి వాహక తీరాన్ని ప్రజలకు అనుకూ లమైన పర్యాటక, వినోద ప్రాంతాలుగా మార్చిన విధానాన్ని వారు వివరించారు. సబర్మతి రివర్ ఫ్రంట్ ను 7 దశల్లో అభివృద్ధి చేయ నుండగా, మొదటి దశ 11.5 కిలో మీటర్ల మేర అభివృద్ధి పనులు పూర్తి అయి నట్లు తెలిపారు. రెండో దశ, మరో 6 నెలల్లో పూర్తి కానుందన్నారు. సబర్మతి రివర్ ఫ్రంట్ ను అభివృద్ధి చేయాలని సంకల్పించిన వెంట నే ఓ ఆర్గనైజేషన్ ప్రత్యేకంగా దీనికోసం ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. వాస్తవ నివాసితులతో నేరుగా చర్చించామని చెప్పా రు. పొలిటికల్ ఇన్వాల్వ్మెంట్ లేకుం డా చూశామన్నారు. పునరావాసం, ఇతర ప్రయో జనాలు నేరుగా నిర్వాసితులకు అందించా మని తెలిపారు. నదికి ఇరువైపు లా విస్తరిం చిన ఈ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు వర ద నియంత్ర ణ, పర్యావరణ పునరుద్ధరణ, పట్టణ పున రుజ్జీవనాన్ని సమన్వయం చేస్తూ, వాకింగ్ ట్రాక్ లు, పార్కులు, తోటలు, వినోద సౌకర్యాలను కల్పిస్తోందని వివరించా రు. థీమ్ పార్క్ లు, తూర్పు, పడమర తీరా లను కలుపుతున్న అద్భుతమైన అటల్ ఫుట్ బ్రిడ్జిను ఈ బృందం సందర్శించింది. సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ జీహెచ్‌ఎంసీ బృందాన్ని ఆకర్షించింది. ఈ అధ్యయన పర్య టన హైదరాబాద్‌లో మూసినదీ తీరాభివృద్ధి, పబ్లిక్ స్థలాల నిర్వహణ, పౌర కేంద్రిత నగర అభివృద్ధికి మార్గ నిర్దేశకంగా నిలుస్తుందని జీహెచ్‌ఎంసీ బృందం అభిప్రాయపడింది. ఈ రివర్ ప్రాజెక్ట్ క్షేత సందర్శన సహా స్టడీటూర్ లో గుర్తించిన బెస్ట్ ప్రాక్టీసెస్ కు సంబంధించిన సమగ్ర నివేదికను ఈ బృందం జీహెచ్‌ఎంసీ, ప్రభుత్వానికి సమర్పించనుంది.

## కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజను కలిసిన యువకులు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజను వారి నివాసంలో శనివారం యువకులు మేకల మహేష్, తెలుగు శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి, భోగి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రకు అవమానం : కాంగ్రెస్ నేతల ఆగ్రహం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అమానుషమైన చర్య అని, ఇది బీజేపీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా తీసుకున్న రాజకీయ నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ రోజు సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫలమండిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దీపక్ జాన్, ఆదం సంతోష్ కుమార్, కోట నీలిమ మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ పేరు భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచ వ్యాప్తంగా అహింస, సత్యం, శ్రమకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. అలాంటి మహనీయుడి పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం తన గాంధీ వ్యతిరేక భావజాలాన్ని మరోసారి బహిర్గతం చేసిందని ఆరోపించారు. దేశంలో పేదలు, కూలీలు, గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించిన అత్యంత కీలకమైన పథకానికి గాంధీ పేరు జత చేయడం వెనుక లోతైన తత్వం ఉందని వారు గుర్తు చేశారు. శ్రమకు గౌరవం, ప్రతి కుటుంబానికి ఉపాధి హక్కు అనే భావన మహాత్మాగాంధీ ఆలోచనల నుంచే పుట్టిందని స్పష్టం చేశారు. అలాంటి పథకం నుంచి ఆయన పేరును తీసివేయడం అంటే భారత రాజ్యాంగ ఆత్మను, స్వాతంత్ర్య ఉద్యమ విలువలను తృణీకరించినట్టేనని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను వక్రీకరించడం, గాంధీ సిద్ధాంతాలను నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారిందని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఇప్పుడు ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడం ద్వారా దేశ ప్రజల మనోభావాలను గాయపరిచిందని, ఇది ప్రజాస్వామ్య దేశంలో ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా కోట్లాది మంది పేద కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకగా నిలుస్తోందని చెప్పారు. అలాంటి ప్రజా ప్రయోజన పథకాన్ని రాజకీయ ద్వేషంతో మార్చడం సరికాదని, ఇది పేదల హక్కులపై దాడి చేసినట్లేనని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ పేరు తొలగించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బీజేపీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ అంశంపై ఉద్యమాలు, నిరసనలు కొనసాగుతాయని, ప్రజల తరుపున పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, గాంధీ ఆశయాలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్ లాల్, జగ్గు, జాంగిర్, అనిల్, చక్రధర్, కల్పన, శిల్పచారి, సందీప్ రాజ్, షకిల్ ఖాన్, అమర్, ఇసాక్, సతీష్, శ్యామ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫలమండి చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన యువ కాంగ్రెస్ నాయకులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనంత కృష్ణారావు నేతృత్వంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె. సాయికుమార్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాయినాథ్ యాదవ్ ప్రధాన కార్యదర్శి ఆర్. సందీప్, రోషన్ లాల్, తార్నాక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరుధ్ సికింద్రాబాద్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కార్తీక్, కమల్, ప్రశాంత్ పాల్, నవీన్, వికాస్ యాదవ్, విజయ్, తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.



COURT NOTICE
**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
O.S.No. 2 of 2026
BETWEEN:
Koyalkar Sheethal & Others
…Plaintiff's
And
The Tahsildar /Mandal Revenue Officer, Asif Nagar Mandal
And another … Defendants
To,
All Concerned ... Defendant No.2
NOTICE
Please take notice that the plaintiff's i.e… Koyalkar Sheethal & others had filed a suit for declaration of legal heirs of deceased Late. Koyalkar Rameshwarji who died on 17-10-2025 vide O.S.No. 2 of 2026 on the file of the Hon'ble IX Junior Civil Judge City Civil Court At Hyderabad, and the same is posted on 06-02-2026 at 10:30 A.M, for submitting objections if any, and also appear in person or through an Advocate, if you fail to appear before the above said Hon'ble Court on the said day the case will be decided on merits in your absence.
(BY ORDER OF THE COURT)
M/S **A.MANIK PRABHU GOUD**
Advocate
R/o: 18-6-636, Laldarwaza,
Hyderabad,
TG - 500053, Cell: - 9391350841

# ముదిరాజులను బిసి (ఏ)లో చేర్చవద్దు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బి సి (డి) లో ఉన్న ముదిరాజులను బీసీ(ఏ)లోకి తేవద్దని తెలంగాణ బీసీ (ఏ) కులాల హక్కుల పరిరక్షణ సమితి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ భాగయ్య మీడియాతో మాట్లాడారు. ముదిరాజులను బిసి(ఏ) లో చేర్చుకుంటే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్న వాకిడి శ్రీహరి మాటలను ఖండిస్తున్నామని అన్నారు. అనంత రామన్ కమిషన్ ను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బి సి (ఏ) కు చెందిన ఏడు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు. 2022లో బీసీ(ఏ)లో 15 కొత్త కులాలను కలపడం తో మొత్తం 68 గా ఉన్నామని అన్నారు. కనుక ముదిరాజులను ప్రత్యేక గ్రూపుగా పరిగణించేందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం బీసీ(ఏ) గ్రూపులకు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి కంటే రామ్ చందర్, కార్యదర్శి గడప శంకర్, ఉపాధ్యక్షుడు గడప శ్రీహరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మురళీ మనోహర్, కోశాధికారి సుధాకర్, సహాయ కార్యదర్శి ఆర్కే భగవాన్, శివ రత్నం తదితరులు పాల్గొన్నారు

## సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: చిన్నారుల్లో దాగి ఉన్న అద్భుతమైన ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో, విజయవాడలోని సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ తమ వార్షికోత్సవ వేడుకలను 'పనాచ్ 2025-26' పేరుతో శనివారం (డిసెంబర్ 10న) ఘనంగా నిర్వహించింది. కిండర్ గార్డెన్ విద్యార్థుల కోసం 'ద కలర్ కింగ్‌డమ్ (రంగుల సామ్రాజ్యం) అనే ప్రత్యేక థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను ప్రతిబింబించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కుమారి సాధనా దేవి సూరపనేని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమ ముగింపులో మేనేజింగ్ డైరెక్టర్ కుమారి సాధనా దేవి సూరపనేని, డైరెక్టర్ జి. మురళీ, సి.బి.ఎస్.సి ప్రిన్సిపల్ శోభ్నా శిరోహి, సి.ఐ.ఇ. ప్రిన్సిపల్ సరితా, అకడమిక్ హెడ్ శిరీష, మరియు వైస్ ప్రిన్సిపల్ మాధవి లత చిన్నారుల



అద్భుత ప్రతిభను అభినందించారు. అధ్యాపక బృందం మరియు సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపనతో విజయవంతంగా ముగిసింది.

## నిప్పాన్ పెయింట్ ఇండియా కొత్త నాయకత్వంలో వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ ఆవిష్కరణ




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్, భారత్: జపాన్‌కు చెందిన నిప్పాన్ పెయింట్ హోల్డింగ్స్‌కు అనుబంధ సంస్థ అయిన నిప్సియా గ్రూప్‌లో భాగమైన, ఆసియా పసిఫిక్‌లో నెం.1 పెయింట్స్ & కోటింగ్స్ తయారీదారైన నిప్పాన్ పెయింట్ ఇండియా, తన కొత్త మేనేజింగ్ డైరెక్టర్ శరద్ మల్హోత్రా నేతృత్వంలో భారత్‌ను కేంద్రంగా చేసుకున్న సుస్థిర వృద్ధి వ్యూహాన్ని ప్రకటించింది. నాయకత్వ మార్పు అనంతరం, భారత్‌పై తమ ప్రణాళికలను స్పష్టంగా వివరించిన మొదటి సందర్భమిది. ఈ వ్యూహం భారత్‌పై దృష్టి సారించిన ఆపరేటింగ్ మోడల్‌ను బలోపేతం చేయడం, ఏకీకృత దృక్పథంతో దేశవ్యాప్త మార్కెట్ విస్తరణను వేగవంతం చేయడం, అలాగే నిప్పాన్ పెయింట్ ఇండియా పోర్ట్‌ఫోలియోను బలపరిచేందుకు ఇనార్గానిక్ వృద్ధి అవకాశాలను అన్వేషించడం వంటి అంశాలపై ఆధారపడి ఉంది. నిప్పాన్ పెయింట్ ఇండియా డెకరేటివ్ బిజినెస్ ప్రెసిడెంట్ మార్క్ టైటస్ మాట్లాడుతూ "నిప్పాన్ పెయింట్ డెకరేటివ్ వ్యాపారానికి భారత్ ఒక ముఖ్యమైన దీర్ఘకాలిక అవకాశం. ప్రీమియమైజేషన్, బ్రాండ్ నిర్మాణం, అలాగే బలమైన ఛానల్ మరియు ఇన్‌ఫ్లుయెన్సర్ భాగస్వామ్యాల ద్వారా భారీ వృద్ధి అవకాశాలు ఉన్నాయని మేము చూస్తున్నాం. ఉత్పత్తి వినూత్నత మరియు తయారీ ఉత్తమతలో గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసులను భారత మార్కెట్‌కు తీసుకురావడమే మా వ్యూహం. ప్రాంతాల డీలర్ పంపిణీ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూనే, భారత్‌లో బలమైన, మార్కెట్‌కు అనుగుణమైన బ్రాండ్లను నిర్మిస్తూ, గ్లోబల్ ఉత్తమ ఆచరణలను అమలు చేయడంపై మేము కట్టుబడి ఉన్నాం అని అన్నారు.

# గీతాంజలి మోడల్ హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## చిన్నారులతో కళకళలాడిన పాఠశాల ప్రాంగణం







కూకట్‌పల్లి మేజర్ న్యూస్:కూకట్‌పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి ఏడవ ఫేజ్ పరిధిలోని గీతాంజలి మోడల్ హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. సంక్రాంతి సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేసేలా పిండి వంటలు, భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు నిర్వహించి విద్యార్థులను ఆకట్టుకున్నారు.గ్రామీణ సంస్కృతి, పండుగ ప్రత్యేకతలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శిస్తూ సంక్రాంతి పండుగను ఎలా జరుపుకుంటామో ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు రంగురంగుల సంప్రదాయ వేషధారణలో అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవిబాబు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అంటే సంతోషం, స్నేహభావం, పరస్పర ఆప్యాయతకు ప్రతీక అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా కలిసి జరుపుకునే పండుగ సంక్రాంతి అని, ఇలాంటి పండుగల ద్వారా పిల్లల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులందరికీ ఆశీర్వాదం తెలుపుతూ మంచి భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ రవిబాబు , ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

## ఉద్రిక్తత! :



చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద శని వారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.బీజేపీ యువజన సంఘం నేతలు నిరుద్యోగులకు జాబ్ కాలెండర్ ప్రకటించి నోటిఫికెషన్స్ వేయాలని కోరారు. శుక్ర వారం ఒడియన్ మాల్ ప్రారంభానికి వచ్చినపుడు విద్యార్డులు నిరసన చేస్తారేమోనని క్రాస్ రోడ్స్ లో పోలీసు భందోబస్తు పెంచారు.గురువారం విద్యార్థులు మెరుపు నిరసన ర్యాలీ తీసారు..ఈ కారణాలతో సీ సీ ఎల్ వద్ద భారీగా పోలీసులు వచ్చారు.లైబ్రరీ వైపు దూసుకువచ్చిన నేతల్ని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## జిల్లాలో జంతు సంక్షేమ కార్యకలాపాలను ప్రొత్సహించేందుకు కొత్త సభ్యుల నమోదుకు కమిటీ నిర్ణయం-డా. సంజీవరావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రైయాల్టీ టు యానిమల్స్ (ఎస్‌పిసిఏ) హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం ఈనెల 8వ తేదిన సీతారాంబాగ్‌లోని జిల్లా పశు వైద్య,పశు సంవర్థక శాఖ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం అసిస్టెంట్ డైరెక్టర్ డా. సంజీవరావు,అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఆర్. విద్యానంద్ గౌడ్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డి.వి.ఏ.హెచ్.ఓ.,గౌరవ కార్యదర్శి డా. ఎం. ప్రవీణ్‌కుమార్, ఎస్.పి.సి.ఏ. హైదరాబాద్ జిల్లా సభ్యులు అహువాల్వియా,జస్రాజ్ శ్రీశ్రీమల్,రిధేష్ జాగిర్దార్, విక్రమ్ చందక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా జంతు సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలపై ప్రత్యేకంగా చర్చించి,తగిన నిర్ణయాలు తీసుకున్నారు. జనవరి,14నుంచి 31వ తేదివరకు జంతు సంక్షేమ పక్షం దినోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. జంతు సంక్షే కార్యకర్తలకు ప్రశంసా చిహ్నంగా అవార్డులు,గుర్తింపు ఇవ్వడం గురించికూడా సభ్యులు చర్చించారు.సంక్షేమ కార్యకలాపాలను మరింత ముందుకు తీసుకువెళ్ళడానికి ఎస్‌పి.సి.ఏ.కి ఆర్థిక సహాయం ఎంతో అవసమని,ఒక ప్రత్యేక ఆజెండా అంశంతో సమావేశం ముగిసింది.

## ఐ కాన్ ఫెలోషిప్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దివ్య దిశ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో అమలుఅవుతున్న యువ నాయకత్వ కార్యక్రమం ఐ కాన్ ఫెలోషిప్ ప్రోగ్రామ్ పోస్టర్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో లాంఛనంగా దివ్య దిశ ప్రతినిధులతోకల్సి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకాన్ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌ద్వారా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలనుంచి 13నుంచి 20సంవత్సరాల వయస్సుగల 80 మంది విద్యార్థులను నాయకత్వం, అవగాహన,ప్రతినిధిత్వ నైపుణ్యాలతో శక్తివంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. యువతలో సురక్షిత ప్రవర్తనలను ప్రొత్సహించడం,పీర్ -లెడ్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, జిల్లా స్థాయిలో స్థిరమైన యువ నాయకుల నెట్‌వర్క్‌ను ఏర్పరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దివ్య దిశ డైరెక్టర్ డా. ఐసిడోర్ ఫిలిప్స్,డి.కె.ఏ. ఆస్ట్రియా ప్రతినిధి ఏలాంగోతోపాటు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుక

**▶▶ జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందికి రగ్గులు పంపిణీ ▶▶ ప్రజల మనిషి...మైనంపల్లి హన్మంతరావు**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మంచి మనిషి, పేదల పెన్నిధి మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అని ఆయన సేవానిరతిని తమ అందరికీ స్ఫూర్తిదాయక మని ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి అన్నా రు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి, హ్యాపీ బర్త్ డే హన్మం తన్న అంటూ జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యమూర్తి చేతులు మీదుగా జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందికి రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కాలనీ సభ్యులు సచిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శు లు వెంకట సుబ్బయ్య, జానయ్య, యాదగిరి, మహిళా ప్రతినిధులు జయలక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మీదుర్గ, పద్మ ప్రతాప్, మోహన్, రాములు, జగదీష్, శేషారావు, రాజేష్, సత్యనారాయణ, శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో ఘనంగా కూకట్‌పల్లి లయన్స్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ లయన్స్ భవన్‌లో నూతనంగా ఏర్పాటైన కూకట్‌పల్లి లయన్స్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రముఖులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్‌సీఓఐ చైర్మన్ బాబురావు, లయన్స్ 320డి డిస్ట్రిక్ట్ గవర్నర్ అమరనాథ్ రావు, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయలక్ష్మి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరసింహ రాజు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఓబుల్ రెడ్డి తదితర లయన్స్ క్లబ్ ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూకట్‌పల్లి లయన్స్ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, పేదల సంక్షేమం వంటి రంగాల్లో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస రెడ్డితో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలి టోటల్ ల్యాబొరేటరీ ఆటోమేషన్‌ను ప్రారంభించిన కిమ్స్ హాస్పిటల్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లోని తన ల్యాబొరేటరీలో అత్యాధునిక టోటల్ ల్యాబొరేటరీ ఆటోమేషన్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించింది. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తొలి సారి అమలు చేసిన సాంకేతికతగా నిలిచింది. దీనితో కిమ్స్ హాస్పిటల్స్ ఖచ్చితమైన నిర్ధారణ, వేగవంతమైన సేవలు మరియు నాణ్యమైన రోగి సంరక్షణకు తన నిబద్ధతను మరింత బలపరిచింది. ఈ అత్యాధునిక టిఎల్ఏ ల్యాబొరేటరీని జనవరి 10న కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లోని ల్యాబొరేటరీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. బి. భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ చీఫ్ ఆఫ్ ల్యాబొరేటరీ మెడిసిన్ డా. రాధికా చౌదరి మరియు కన్సల్టెంట్ బయోకెమిస్ట్ డా. మహమ్మద్ మొయినుద్దీన్ మాట్లాడుతూ టోటల్ ల్యాబొరేటరీ ఆటోమేషన్ ద్వారా మానవ జోక్యం తగ్గి, ప్రీ-అనలిటికల్ మరియు అనలిటికల్ లోపాలు తగ్గుతాయని, బయోసేఫ్టీ మెరుగవుతుందని, పరీక్షల ఫలితాలు వేగంగా అందుతాయని తెలిపారు. అంతేకాకుండా, వర్క్‌ఫ్లో పూర్తిగా సమగ్రంగా పనిచేయడం, ఆధునిక డ్రై కెమిస్ట్రీ సాంకేతికతకు మారడం వలన నాణ్యత స్థిరంగా ఉండటం, వనరుల సమర్థ



వినియోగం మరియు వైద్య నిర్ణయాలు వేగంగా తీసుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. దీని ద్వారా రోగుల చికిత్స ఫలితాలు మరింత మెరుగవుతాయని పేర్కొన్నారు. ఈ టిఎల్ఏ వ్యవస్థ ద్వారా సాధారణ అత్యవసర పరీక్షల సమయం తగ్గడం, పరీక్ష ఫలితాల్లో స్థిరత్వం పెరగడం, రోగి భద్రత మెరుగవడం మరియు ఎక్కువ సంఖ్యలో నమూనాలను సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం లభిస్తాయి. ఈ ప్రారంభంతో కిమ్స్ హాస్పిటల్స్ ఆధునిక డయాగ్నోస్టిక్స్‌లో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే తన దృష్టిని ముందుకు తీసుకెళ్తోందన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన బండి రమేష్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫతేనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు, టెంపుల్ చైర్మన్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో రూపొందించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో శనివారం కూకట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ హేమ దుర్గ భవన్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ క్యాలెండర్ రూపకర్తలకు అభినందనలు తెలుపుతూ, భక్తి భావంతో రూపొందించిన ఈ క్యాలెండర్ భక్తులకు ఆధ్యాత్మిక ప్రేరణనిచ్చేలా ఉండాలని ఆకాంక్షించారు. నర్సింగ్ రావు కి కార్యక్రమ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, కుక్కల రమేష్, రాజు ముదిరాజ్, కిట్టు, రాజ్ పటేల్, నర్సింగ్ రావు, వరహాల స్వామి, అస్లాం, గంధం రాజు, కొప్పిశెట్టి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన రంగారెడ్డి జిల్లా విద్యార్థులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : కామారెడ్డి జిల్లా పాత రాజంపేటలో ఈనెల7 మంచి 9 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అధ్భుతమైన తమ సృజనతో నిర్మాంజీవిత సమస్యలకు పరిష్కారం చూపుతూ తయారు చేసిన ప్రదర్శనలతో. న్యాయనిర్ణేతలను అబ్బుర పరిచారు. ఈ విద్యార్థుల ప్రదర్శనలు న్యాయ నిర్ణయతలను, సందర్శకులను అలకించాయని జిల్లా సైన్స్ అధికారి . వై. శ్రీనివాస రావు డీఎస్సీ తెలిపారు. ఈ ద్రప్రదర్శనలో మన జిల్లా నుండి3 ఇన్స్పైర్ ప్రాజెక్టులు జాతీయస్థాయిక ఎంపిక కాబడినవి. 1. ఆటోకమెటిక్ టాయిలెట్ మిషన్.: దీని ద్వారా పాఠశాల యందు విద్యార్థుల మరియూ పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రపరిచే విధానంను ఎం ఎంయోగబ్రహ్మాచారి తయారు చేసిన ప్రాజెక్ట్ ఎన్నికైనది. జడ్పీహెచ్ఎస్ బాలాపూర్ పాఠశాల విద్యార్థి తయారు చేసినట్లు గైడు టీచరు శ్రీ శ్రీనివాస్ తెలిపారు. 2. హార్ట్ సేఫర్ న్యాక్. దీని ద్వారా గుండెకు హానిని ముందే గుర్తించి తగు జాగ్రతలు తీసుకోని ప్రాణాలు కాపాడ వచ్చును. దీనిని సైబర్ ఎడ్జ్ పాఠశీల విద్యార్థి టి. సాత్రిక తయారు చేసినట్లు టీచర్ సంతోష్ తెలిపారు. 3. స్మార్ట్ క్రేతిల్ మానిటరింగ్ సిస్టమ్: దీనిని చిన్న పిల్లలు ఊయలలో వేసినప్పుడు జరిగే అనార్థాలు తెలుసుకునే ప్రాజెక్టును 6వ తరగతి విద్యార్థిని శ్రీవిద్యా వికాసీ తయారు చేసినట్లు టీచర్ జయశ్రీ పేర్కొన్నారు.

## పోటీలో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ మహిళలకు ప్రత్యేకమని, ప్రతి ఇంటి ముందు రంగుల రంగవల్లులు తీర్చిదిద్ది పండుగ శోభ ను ప్రతిబింబ చేస్తారని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని మణిపూరి కాలనీ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లింగోజిగూడ ఓల్డ్ విలేజ్ తదితర కాలనీలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ప్రతి కాలనీలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని రంగురంగుల రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్లతోపాటు పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు కార్పొరేటర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే ప్రతి మహిళ ఎంతో ఉత్సాహంగా పది రోజులపాటు ఇండ్ల ముందు రంగుల రంగవల్లులు తీర్చిదిద్దుతారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, వసంత, దేవి, పార్వతి,దుర్గమ్మ, లక్షిత, క్రాంతి,పద్మ, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలల నృత్య సమ్మోహనం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి ఆధ్వర్యంలో శ్రీరమ వాణి సుందరి నృత్యగురువు కు చెందిన శ్రీవాణి నృత్యనికేతన్ విద్యార్థులచే నృత్యప్రదర్శన నిర్వహించారు. శ్రీశృంగేరి శంకరమఠంలో ఈ కార్యక్రమం జరిగింది. జి.వల్లీశ్వర్(సీనియర్ సంపాదకులు),కవి రఘుశ్రీ(సభాధ్యక్షత-మానస అధినేత)విక్రమ్ దాచేపల్లి, వడ్లకొండ వెంకట్రావ్, శ్రీరమ వాణిసుందరి, అప్పారావు అతిథులుగా హాజరయ్యారు. సాయిహర్షిణి, లాస్య, మేఘన, సహస్ర,శివాన్విత,తన్విక, వర్ణిక, యోషికలు తమ నాట్యంతో సమ్మోహన పరిచారు. ఈమేరకు వివరాలను పాలపర్తి సంధ్యారాణి ఓ ప్రకటనలో తెలిపారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి

## ఎల్లమ్మబండ వయా 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుంచి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారిపై చేపడుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ , జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, ఉషముళ్ళపూడి కమాన్ నుంచి గాజులరామరం వెళ్లే ఎల్లమ్మబండ రహదారి నిత్యం తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. పనులలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కోసం ఉషముళ్ళపూడి కమాన్ నుంచి సిక్కుల బస్తీ వరకు పాదయాత్రగా స్వయంగా నడుచుకుంటూ పరిశీలన చేపట్టినట్లు వివరించారు.రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ స్పష్టమైన ప్రణాళిక రూపొందించి, పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని, నాణ్యత ప్రమాణాలతోనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.ఎల్లమ్మబండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్థంబాలను వెంటనే స్థానభ్రంశం చేయాలని, రోడ్డు డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనుల్లో వేగం పెంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.100 ఫీట్ రోడ్డు విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజల సమయం, ఇంధనం ఆదా అవుతాయని తెలిపారు. మన్నికైన, నాణ్యమైన రోడ్ల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మహంకాళి వరద నీటి కాల్వను కూడా ఆయన పరిశీలించి, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గణితంలో బి.శ్రీకళకు పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బి.శ్రీకళ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఒక గొట్టంలో కదలిక, సంకోచ ప్రాంత ప్రవాహాల యొక్క గణిత విశ్లేషణ, నమూనా రూపకల్పన'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.మారుతీ ప్రసాద్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ అధ్యయనం శారీరక వ్యవస్థలకు సంబంధించిన సంక్లిష్ట ద్రవ ప్రవాహాల గణిత నమూనాపై గణనీయమైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. ఈ పరిశోధన, రక్త ప్రవాహం, ఇతర జీవ రవాణా విధానాలకు అనువర్తనాలతో, ఎలాస్టిక్ గొట్టాలలోని సంకోచించిన ప్రాంతాల ద్వారా అలల వంటి కదలికతో జరిగే ద్రవ ప్రవాహంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ అధ్యయనం నానోఫ్లూయిడ్లు, మైక్రోపోలార్ ద్రవాలు, జంట ఒత్తిడి ద్రవాలు, హెర్షెల్–బల్క్లీ ద్రవాలు వంటి వివిధ న్యూటన్ స్నిగ్ధత నియమాన్ని పాటించని ద్రవాలపై ఉష్ణ ప్రభావాలను పరిశీలిస్తుందని తెలిపారు. స్థిరత్వం, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి స్థాపించబడిన విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగిస్తుందన్నారు. డాక్టర్ శ్రీకళ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ -- గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మోడీ పిలుపుతో లోక కల్యాణార్థం ప్రత్యేక పూజలు

## బౌరంపేట్ శివాలయంలో దుండిగల్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో అభిషేకాలు



దుండిగల్ మేజర్ న్యూస్, భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు దుండిగల్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో బౌరంపేట్ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో (శివాలయం) లోక కల్యాణార్థం శివునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బౌరంపేట్ గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సోమనాథ జ్యోతిర్లింగ మహా పుణ్యక్షేత్రం వెయ్యి సంవత్సరాల క్రితం అరబ్ గజినీల దాడులకు గురై ధ్వంసం కాగా, అనంతరం ఆలయం పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, దుష్ట వినాశనం గావించి లోక కల్యాణార్థం బౌరంపేట్ భక్తులతో కలిసి ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు నల్ల రామచంద్రరెడ్డి , జక్కాని కైలాష్ గుప్తా , మునిగాల పాండురంగ గుప్తా , నాసి శ్రీపాల్ రెడ్డి, వై. శ్రీనివాస్ రెడ్డి, మన్నె బాల్ రాజ్ పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు దమ్మగారి సీతారాంరెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి, కొమ్ము ప్రశాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి , మిద్దెల బాల్ రెడ్డి , పి. విష్ణువర్ధన్ రెడ్డి, ఆకుల యాదయ్య పాల్గొన్నారు.అలాగే మల్లన్న గుడి కమిటీ అధ్యక్షులు, సభ్యులు, పలునూరి పద్మారెడ్డి గారు, చింత మల్లేష్, నాచారం సురేష్ యాదవ్ , దుగ్గర్ నవీన్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ శాంతి, ప్రజల శ్రేయస్సు, లోక కల్యాణం కోసం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందకరమని తెలిపారు.

# మహిళలను ప్రోత్సహించడానికి ముగ్గుల పోటీలు

### తులసీవనంలో ముగ్గుల పోటీలు

### విజేతలకు శిరీష సత్తూర్ బహుమతులు అందజేత



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మహిళలను ప్రోత్సహించడానికి ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్ అన్నారు. శనివారం కూకట్ పల్లి సర్కిల్ లని 124 డివిజన్ ఆల్విన్ కాలనీ లోని తులసివనం అపార్ట్మెంట్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగోలి (ముగ్గుల) పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ మహిళలు ప్రస్తుత తరుణంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళలకు ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో తులసి వనంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న వారందరితో పాటు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న కృష్ణ కుమారి కి బహుమతి ప్రదానం చేశారు శిరీష సత్తూర్. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్, అనిత, అశోక్, హరికిషోర్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారం




కూకట్‌పల్లి మేజర్ న్యూస్ , గత కొన్ని రోజుల క్రితం కూకట్‌పల్లి డీమార్ట్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటనపై స్పందించిన కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసింది.కూకట్‌పల్లి ప్రశాంతి నగర్‌కు చెందిన ఎంకి.విత్తవ్వ అనే మహిళను మల్లికార్జున అనే వ్యక్తి ద్విచక్ర వాహనంతో ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి మృతురాలి కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం వద్దకు చేరుకుని ప్రమాద వివరాలను తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఎండి సలీం యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రమాదానికి కారకుడైన మల్లికార్జునను సంప్రదించి, మృతురాలి బస్తీలోని పెద్దల సమక్షంలో చర్చలు జరిపారు. అనంతరం మృతురాలు ఎంకి.విత్తవ్వ భర్త ఎంకి.సాయిలు కుటుంబ సభ్యులకు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం చేతుల మీదుగా రూ.5 లక్షల నష్టపరిహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న నిరుపేద కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అవసరమైన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక పెద్దలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర సందర్భంగా ఎసిపి రవి కిరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దామోదర్ రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్,నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి ఎసిపి రవి కిరణ్ రెడ్డి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ,ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు అందించాలని, భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి హృదయ వైద్య శిక్షణ

## "ఫెలోస్ ఇండియా 2026"తో మెడికవర్ హాస్పిటల్స్ మరో ముందడుగు



హైదరాబాద్,, మేజర్ న్యూస్ ప్రతినిధి: హృదయ వైద్య రంగంలో తెలంగాణను జాతీయ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా మెడికవర్ హాస్పిటల్స్ హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక "ఫెలోస్ ఇండియా 2026" అధునాతన ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. జనవరి 9 నుంచి 11 వరకు నోవోటెల్ హైదరాబాదు కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ మూడు రోజుల అకడమిక్ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి ప్రముఖ హృదయ వైద్య నిపుణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ నగరం దేశంలోని యువ హృదయ వైద్యులకు అధునాతన శిక్షణ కేంద్రంగా మరోసారి నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల నుంచి కార్డియాలజీ ఫెలోస్ యువ కన్సల్టెంట్లు పాల్గొని, ఆధునిక హృదయ చికిత్సలపై లోతైన అవగాహన పొందారు. మూడు రోజుల పాటు జరిగిన శాస్త్రీయ సదస్సుల్లో క్లిష్టమైన కోరొనరీ యాంజియోప్లాస్టీలు, స్ట్రక్చరల్ హార్ట్ డిసీజ్ చికిత్సలు, ఆధునిక వాల్వులర్ ప్రొసీజర్లు, కొత్త వైద్య పరికరాలు మరియు భవిష్యత్తు కార్డియాలజీపై ప్రత్యేక సెషన్లు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డా. ఎన్. ప్రతాప్ కుమార్, ఆర్గనైజింగ్ ఛైర్మన్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌ను దేశంలోనే ఒక ప్రముఖ కార్డియాలజీ శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. 'ఫెలోస్ ఇండియా 2026' ద్వారా యువ వైద్యులు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు సొంతం చేసుకున్నారు" అన్నారు. డా. శరత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెలోస్ ఇండియా 2026, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ, "తెలంగాణలో హృదయ వ్యాధులు పెరుగుతున్న ఈ సమయంలో,అత్యాధునిక శిక్షణ పొందిన వైద్యులు రోగులకు మెరుగైన చికిత్స అందించగలరు. ఈ కార్యక్రమం ఆ దిశగా కీలక పాత్ర పోషించిందని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ విద్యా ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ డా. అనిల్ కృష్ణ జి., చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, మెడికవర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ ,"హైదరాబాద్ నుంచి దేశవ్యాప్తంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మా దృష్టికి 'ఫెలోస్ ఇండియా 2026' ఒక సజీవ ఉదాహరణ. తెలంగాణ ప్రజలకు ప్రపంచ స్థాయి హృదయ వైద్యం అందించడమే మా లక్ష్యం" అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో, హైదరాబాద్ నగరం అధునాతన హృదయ వైద్య శిక్షణకు హబ్‌గా మరింత గుర్తింపు పొందిందని, మెడికవర్ హాస్పిటల్స్ తెలంగాణ ఆరోగ్య రంగంలో తన కీలక పాత్రను మరోసారి చాటిందని నిర్వాహకులు తెలిపారు.



## సర్దార్ పటేల్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సర్దార్ పటేల్ నగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నగలు ఇటీవల అపహరణకు గురైన ఘటన నేపథ్యంలో, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం స్థానిక నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన చోరీ ఘటన తీరుపై ఆలయ అసోసియేషన్ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల విశ్వాసానికి భంగం కలిగించే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆలయ పూజారులు బండి రమేష్ కి ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ భద్రత, సీసీ కెమెరాలు, పోలీస్ నిఘా వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సూరజ్ తివారి, లక్ష్మయ్య, సాయిబాబా చౌదరి, కుక్కల రమేష్, రాజు ముదిరాజ్, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, పిడికిలి గోపాల్ చౌదరి, మధు, రాజు పటేల్, కిట్టు, వినయ్ ముదిరాజ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చేప చర్మంతో కుక్క దేహానికి పునర్జీవం : డాక్టర్ వెంకట్ యాదవ్ వెల్లడి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: తీవ్రమైన ఇన్ ఫెక్షన్ కారణంగా యాభై శాతం చెడిపోయిన కుక్క చర్మానికి చేప చర్మంతో అంటుకట్టుట విధానంతో విజయవంతంగా పునర్జీవం కల్పించినట్లు హైదరాబాద్, పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ వెటర్నరీ డాక్టర్ వెంకట్ యాదవ్ చెప్పారు. ఈ చికిత్స భారతీయ పశువైద్యంలో ఒక నూతన ఆవిష్కరణ అని ఆయన పేర్కొన్నారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ వెంకట్ యాదవ్ ఈ వినూత్న చికిత్స గురించి వివరించారు. విషపూరిత ఇన్ ఫెక్షన్ ఉన్న ఎనిమిది నెలల వయస్సు ఉన్న కుక్కకు వినూత్నంగా అత్యాధునిక పునరుత్పత్తి పద్ధతులను అవలంభించి ప్రాసెస్ చేయబడిన చేప చర్మాన్ని కుక్కకు ఇన్ ఫెక్షన్ సోకిన చోట (అంటుకట్టే విధానంతో) అమర్చినట్లు వివరించారు. చేప చర్మం అంటుకట్టుట కోసం ప్రత్యేకంగా క్రిమిరహితం చేసి జాగ్రత్తగా శుభ్రపరచడం, డీబ్రిడ్ తర్వాత కాలిన గాయాలపై అతికించామని తెలిపారు. సహజ కొల్లాజెన్, ఒమేగా కొవ్వు ఆమ్లాలు, బయో యాక్టివ్ సమ్మేళనాలతో సమృద్ధిగా ఉన్న ఈ చేప చర్మం తాత్కాలిక చర్మ ప్రత్యామ్నాయంగా పనిచేసిందని, ఇది సహజంగా గాయానికి అంటుకుని ఉంటుందని, తేమను తట్టుకుని వేగవంతమైన ఎపిథీలియలైజేషన్ ప్రోత్సహిస్తుందని డాక్టర్ వెంకట్ వివరించారు. సమావేశంలో ప్రభుత్వ వెటర్నరీ కళాశాల మాజీ ప్రిన్సిపల్, పశు వైద్యరంగంలో ప్రముఖులైన ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ కుక్కకు చేప చర్మం అంటుకట్టుట విధానం పశువైద్య గాయాల చికిత్సలో 'గేమ్ ఛేంజర్' అని ప్రశంసించారు. విషపూరిత ఇన్ ఫెక్షన్ అరుదుగా కనిపించే జంతువులకు అంటుకట్టుట చికిత్సలో అద్భుతమైన వైద్య పురోగతి, మెరుగైన స్థాయిలో కోలుకోవడాన్ని గుర్తించినట్లు చెప్పారు. పశువైద్య రంగంలో ఈ పురోగతి ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా ప్రపంచ స్థాయి పశువైద్యంలో కొత్త శకానికి నాంది పలికిందన్నారు. పశువైద్య నిపుణులు డాక్టర్ షిరిన్ మాట్లాడుతూ కుక్కకు చేప చర్మం అంటుకట్టుట చికిత్స ద్వారా జంతువులలో కాలిన గాయాలు, ఇన్ ఫెక్షన్ సంక్లిష్ట గాయాల కేసులకు సంరక్షణ ప్రమాణాలను పునర్ నిర్వచించవచ్చన్నారు. ఈ ప్రక్రియ కేవలం ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా భారతదేశంలో పశువైద్య వైద్యం కోసం కొత్త అవకాశాలను తెరిచారు అని డాక్టర్ షిరీన్ పేర్కొన్నారు. ఈ చికిత్స పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ యొక్క పెరుగుతున్న పాత్ర, ఆవిష్కరణ, పరిశోధన ఆధారిత సంరక్షణ మరియు క్లిష్టమైన వైద్య సవాళ్లను ఎదుర్కొంటున్న పెంపుడు జంతువుల ప్రేమికులకు ఆశా కేంద్రంగా నిలుస్తుందన్నారు.

## వినాయక్ నగర డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం

### కార్పొరేటర్ రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ కాకతీయనగర్ లో రూ 16 లక్షల అంచనా వ్యయంతో నూత నంగా చేపట్టబోయే రోడ్ పనులను ఆమె శుక్రవారం ప్రారం భించారు. అదే విధంగా దీన్ దయాల్ నగర్ లో స్థానిక కమ్యూనిటీ హాల్ ఆవరణలో రూ 6 లక్షల వ్యయంతో సీని యర్ సిటిజన్స్ టాయిలెట్స్ నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల తన పదవీ కాలంలో తన శక్తి మేర వినాయక్ నగర్ డివిజన్ ను శరవేగంగా అభి వృద్ధి చేశానని స్పష్టం చేశారు. పలు కాలనీలలో అభివృ ద్ధి పనులు పూర్తి అయ్యాయని, కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతు న్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో అపరిష్కృతంగా మిగి లిన పనులను పూర్తి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్య క్రమాలలో ఏఈ నవీన్, వర్క్ ఇన్సెపెక్టర్ సాగర్, వెంకటేష్, కాలనీ అధ్యక్షులు బాబురావుగౌడ్, కాలనీ వాసులు రాజేష్, తిప్పరెడ్డి, లలిత, ఉష కిరణ్,పుష్ప,బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్, సాయిసురేష్, జగదీష్, శృకేష్, రమేష్, శ్రీని వాస్, గురువయ్య, దీన్ దయాల్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఉపేందర్, కార్యదర్శి నర్సింగ్ రావు, జగదీష్, సురేష్, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్, సాయిసురేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన విద్యార్థి నాయకులపై కేసులు నమోదు చేయడం అన్యాయం

### బిఆర్ఎస్. లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు సిందం శ్రీకాంత్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలనే సదుద్దేశంతో, ప్రజల్లో అవగాహన పెంచేందుకు బిఆర్ఎస్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మియాపూర్ త్రివేణి స్కూల్ సమీపంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంపై అనుమతి లేదనే నెపంతో కేసులు నమోదు చేయడం అత్యంత అన్యాయం ప్రజాస్వామ్య విరుద్ధమని బిఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సిందం శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. సామాజిక బాధ్యతతో, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా చైతన్యం కల్పించిన విద్యార్థి నాయకుడు రాజుపై కేసు నమోదు చేయడం దుర్మార్గపు చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై మియాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్‌ను కలిసి పూర్తి వివరాలు తెలుసుకున్నామని, రాజుకు కావలసిన న్యాయపరమైన సహాయాన్ని పార్టీ తరపున అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలన పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తూనే, మరోవైపు అదే లక్ష్యంతో ప్రతిపక్ష పార్టీలు చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని శ్రీకాంత్ విమర్శించారు. ఈ చర్యల వెనుక రాజకీయ కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఆక్షేపించారు. ఇటీవలి కాలంలో బిఆర్ఎస్. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సహించలేక తొలగించడం, ఇప్పుడు విద్యార్థి నాయకులపై కేసులు పెట్టడం ఇవన్నీ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. ఇలాంటి ప్రజావ్యతిరేక చర్యలకు రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవతా రెడ్డి, కిరణ్ యాదవ్, వ్వాళ్ల హరీష్ రావు, పరునంది శ్రీకాంత్, నరేందర్ యాదవ్, మాజీద, వడ్డే రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా 'మైనంపల్లి' జన్మ దినోత్సవం

● క్యాంప్ కార్యాలయంలో...కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నేతలు ● భారీ ర్యాలీగా మెదక్ తరలిన కాంగ్రెస్ నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గం ముద్దుబిడ్డ, అభివృద్ధి స్ఫూర్తి ప్రధాత, పేదలపెన్నిధిగా పేరుగాంచిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మైనంపల్లి హన్మంతరావు తన జన్మదిన వేడుకను అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. శనివారం మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ ను కట్ చేసి తిని పించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో వరుసగా నాలుగు రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలతో మైనంప ల్లి హన్మంతరావు 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చిన కాంగ్రెస్ నాయకులు, మల్కాజిగిరిలో కేక్ కట్ చేసి ఇక్కడి నుంచి 500 కార్లతో భారీ ర్యాలీగా మెదక్ నియోజక వర్గానికి తరలి వెళ్లారు. అంతకు ముందు నిజామాబాద్ లో దైవ సన్నిధిలో గడిపిన 'మైనంపల్లి', ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం, ఇతర నియోజకవర్గాల నుంచి తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , తన అభిమానుల సమక్షంలో 'మైనంపల్లి' పుట్టిన ఊరు కొర్విపల్లి గ్రామంలో అంగరంగ వైభ వంగా పుట్టినరోజు సంబరాలు జరుపుకు న్నారు. ర్యాలీగా వచ్చిన 'మైనంపల్లి'ని పలువురు అభిమానులు కలిసి గజమాలతో సన్మానించి ఆయన కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకతీ తంగా



మల్కాజిగిరికి చెందిన పలువురు నాయకులు,'మైనంపల్లి' ని వ్యక్తిగతంగా పూలబొకే శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**కాంగ్రెస్ లో కొత్త జోష్..!** తమ అభిమాన నేత, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టిన రోజు వేడుక మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. వరుసగా నాలుగు రోజల ముందు నుంచే సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పలు కూడళ్లలో మైనంపల్లి కటౌట్ లతో నింపేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలతో సోషల్ మీడియా ప్రచారం హోరెత్తించారు.శనివారం మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు ఒక పండగలా జరుపుకున్నారు .మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్



యాదవ్, సీనియర్ నేతలు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు,మైనారిటీ నేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ కార్యదర్శి ఎండి ఫరూక్ అలీ, సీనియర్ నాయకురాలు మైముదాబేగం, షేక్ జాన్ బీ, సయ్యద్ సాధిక్ హుస్సేనీ తదితరులు మెదక్ కొర్విపల్లి గ్రామానికి వెళ్లి తమ అభిమాన నేత మైనం పల్లి హన్మంతరావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నేత పిట్టల శ్రీనివాస్ ,ఇదుపులపాయలోని వనదుర్గమ్మ ఆలయాన్ని దర్శించి, మైనంపల్లి హన్మంతరావు పేరిట అర్చన చేయించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి 186 డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు వెంకన్న, రహీం భాయ్, భాస్కర్ , చుంకు శ్రీనివాస్, ఫరూఖ్ అలీ, ముక్తార్, గడ్డం సత్తి, ఎల్లం, చరణ్ ,అజయ్,చందు,ప్రేమ్, మహమూద్, మహిళా నాయకురాలు రాణి, మహమూద, జాన్ బీ, సంగీత, సునీత, కాసింబీ,పద్మ తదితరులు తలబశ్రీశ్రీరలి వెళ్ళి మైనంపల్లి హన్మంతరావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## మన దేవాలయాలను కాపాడుకోవాలి

రవిప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ - 2026 సోమనాథ ఆలయంపై 1025 జనవరిలో గజనీ మహమ్మద్ దాడి చేసి 2026 నాటికి 1000 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా మరియు 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా అమృతోత్సవం పేరుతో భారత ప్రధాని నరేంద్రమోడీ జనవరి 11న సోమనాథ్ క్షేత్రంలో సహస్ర సంకల్పయాత్ర ప్రారంభిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బౌద్ధనగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో గల శివాలయాలలో ఓంకార జపం నిర్వహించడం జరిగిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, నేతి సత్యనారాయణ, కొమరయ్య, నాగరాజ్, భరద్వాజ్, రాఘవేంద్ర, అశోక్, దీపక్, శ్రీధర్, గజరాజు పాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజల పక్షాన నిలిచే పత్రికే సూర్య: కొలను హనుమంత్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్, సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొలను హనుమంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్య దినపత్రిక ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తోందని కొనియాడారు. నిజాయితీగల జర్నలిజంతో ప్రజలకు సత్యాన్ని చేరవేయడంలో సూర్య దినపత్రిక తనదైన ముద్ర వేసిందని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని పొందిన పత్రికగా భవిష్యత్తులోనూ అదే బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొలను జీవన్ రెడ్డి, ఆలేటి శీను, సిద్ధనోల సంజీవరెడ్డి, మారేడు ప్రశాంత్ రెడ్డి, గంగిరెడ్డి, ఆదిరెడ్డి, కొలను విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనీస్ మాంజాపై కఠిన చర్యలు

ఆర్‌సీ పురం--చందానగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో చైనీస్ మాంజా అమ్మకాలు నిషేధం : పోలీసులు



చందానగర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్‌సీ పురం మరియు చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గాలిపటాలు, మాంజ విక్రయించే షాప్ నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ వై శ్రీనివాస్ కుమార్, ఎసిపి ఆర్‌సీ పురం డివిజన్, జి. జగన్నాథ్,ఎస్ హెచ్ ఓ ఆర్‌సీ పురం, విజయ్ కుమార్, ఎస్ హెచ్ ఓ చందానగర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం నిషేధించిన చైనీస్ మాంజా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరి దుకాణాల్లో విక్రయించ కూడదని స్పష్టంగా హెచ్చరించారు. చైనీస్ మాంజా వలన పర్యావరణానికి, మానవాళికి మరియు పక్షులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు.నిషేధిత చైనీస్ మాంజా విక్రయించినా, నిల్వ ఉంచిన సంబంధిత షాప్ నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి సురక్షితంగా, ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని వారు కోరారు.

### "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన జగన్నాథ్ నర్సింగ్ మందిర్ పూజారి పండిత్ రాఘవ్ ద్వివేది



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: "సూర్య" దిన పత్రిక హైదరాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాలండర్‌ను శనివారం ముస్లీంజంగ్ బ్రిడ్జి సమీపం లోగల శ్రీ జగన్నాథ్ -నర్సింగ్ మందిర్‌లో ఆలయ పూజారి రాఘవ్ ద్వివేది ప్రత్యేకంగా సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌కు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో "సూర్య" దిన పత్రిక సిటీ స్టాఫ్ రిపోర్టర్ గోగికార్ శ్రీనివాస్‌జీ,సంఘ సేవకులు రమాకాంత్‌కూడ పాల్గొన్నారు.



బిజెపి రాష్ట్ర పిలుపు మెరకు సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సందర్బంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ లో వివేక్నగర్‌లోని జనతా పార్క్లో మాజీ కార్పొరేటర్ శ్రీమతి శైలజ గోపాల్ గారి అధ్వర్యం లో మహాశివుడికి అభిషేకం మరియు పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మనికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టీ గోపాల్ గారితో పాటు గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, సాయిచంద్, శ్రీకాంత్, సురేష్, సత్తిరెడ్డి, వాణి శాస్త్రి, సత్యం దోనేటి, నర్సింగ్‌రావు,గోవర్ధన్, వనజారాణి, ఉమాదేవి, లావణ్య, ఉదయ, లక్ష్మి, వాచస్పతి, ప్రసాద, రామకృష్ణ, శరణ్. ఈశ్వర్,గౌరీ, సాయి, విశ్వనాథం, లక్ష్మీనారాయణ (బంటి) ఇంకా ఇతర పార్టీ సభ్యులతో పాటు స్థానికులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు:

**ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# శక్తి నిర్మాణ శిక్షణ శిబిరం విజయవంతంతో ఉత్సాహంలో "మాసు

- బీసీల చైతన్యం కోసం ఏర్పడిన మన ఆలోచన సాధన సమితి "మాసు
- అధ్యక్షుడు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- బీసీలలో ఉన్న అన్ని రంగాల ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు
- గత ఏడాదిగా చిత్తశుద్ధితో పనిచేస్తున్న "మాసు
- రెండు రోజులపాటు బీసీలకు శిక్షణ
- గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని చైతన్య పరుస్తాం



హైదరాబాద్, మేజర్ న్యూస్: రెండు రోజులపాటు బీసీల చైతన్యం కోసం నిర్వహించిన శక్తి నిర్మాణ శిబిరం విజయవంతం కావడంతో మన ఆలోచన సాధన సమితి "మాసు కార్యవర్గంతో పాటు బీసీలలో మరింత ఉత్సాహం నెలకొంది. మన ఆలోచన సాధన సమితి (మాస్) కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పద్మశాలి భవన్ లో జరిగిన రెండు రోజుల సంఘటనా శక్తి నిర్మాణ శిక్షణా శిబిరంలో రెండో రోజు కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 7:00 గంటల వరకు యోగా శిక్షణ, 9 గంటలకు బీసీలాలో చైతన్యం, ఐక్యత కోసం 3 కిలోమీటర్ల వరకు యాదగిరిగుట్టలో పాదయాత్ర నిర్వహించడం, తరువాత జరిగిన కాలంశం ప్రకారం ముఖ్య వక్తలు, ముఖ్య అతిథులుగా గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, కత్తి వెంకట స్వామి, బీసీ పొలిటికల్ చైర్మన్ బాలాగోని బాలరాజ్ గౌడ్, అశోక్ గౌడ్ సార్, బీసీ ఉద్యమకారులు దాసు సురేష్, వడ్డాణం శ్రీనివాస్, ఈసీఐఎల్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, బీసీ సంఘం జాతీయ నాయకులు గుజ్జ కృష్ణ నేత, కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీరుదొడ్డి శివానంద్, నల్ల అరుణ నేత, అయిలి వెంకన్న గౌడ్, కాసార్ల యాంకమ్మ, నాంపల్లి శంకర్, అంబాలా నారాయణ గౌడ్, భైరు శేఖర్ గంగపుత్ర, సర్ల లోకేష్, విజయ్ కుమార్ గౌడ్, దుర్గయ్య గౌడ్, జంపాల నాయీ, సామల యాదగిరి, గుడిసె ప్రభు గంగపుత్ర,పెంటం ప్రసాద్ గంగపుత్ర మేధావులు, విద్యావేత్తలు పాల్గొన్నారు..ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు సంఘటన శక్తి నిర్మాణ శిక్షణ శిబిరం ప్రాముఖ్యతను వివరించారు. బీసీ వర్గాల ఐక్యత, సామాజిక చైతన్యం, రాజకీయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. బీసీ ఉద్యమాల చరిత్రను, ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను, భవిష్యత్ కార్యాచరణను వివరంగా చర్చించారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఉందని, యువత ఇందులో ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ శిక్షణా శిబిరం బీసీ ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తుందని, భవిష్యత్‌లో మరింత బలమైన ఉద్యమాలకు పునాది వేసి,నాయకత్వం వహించబోయేది, రాజ్యాధికారం సాధించగలిగేది కూడా మన ఆలోచన సాధన సమితి మాత్రమే అవుతుందని వక్తలు కొనియాడారు. తెలంగాణలో ఇప్పటి వరకూ నక్సల్ బరి ఉద్యమం,సాయుధ రైతాంగ పోరాటం , తెలంగాణ తొలిదశ,మలిదశ ఉద్యమం జరిగాయి. కానీ బీసీలకు పాక్షిక ప్రయోజనాలు కలిగాయి కానీ, శాశ్వత ప్రయోజనాలు కలగలేదు. పోరాటం మనం చేస్తే,ప్రాణాలు అర్పిస్తే రాజ్యం మాత్రం దోపిడి కులాలు అంటి పెట్టుకుని బీసీలను కేవలం పాలితులుగా, సేవకులుగా, కార్యకర్తలుగా చేసి రాజ్యం మాత్రం గుప్పిట పెట్టుకుని, బీసీలు ఎన్ని ఉద్యమాలు చేసినా,ఎంతో మంది అమరులైనా బీసీలకు జరిగింది, ఒరిగింది ఏమీ లేదని,ఇక జరగాల్సింది బీసీ రాజకీయ ఉద్యమమే అని వక్తలు పేర్కొన్నారు. ఇటువంటి శిక్షణా శిబిరాల ద్వారా నాయకుల సైన్యాన్ని తయారు చేస్తున్న కటకం నర్సింగ్ రావు ని, వారికి సహకరిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహా గౌడ్, పూస నర్సింహా బెస్త, సలహా మండలి సభ్యులు తడక యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు గౌడ్, పంతంగి విట్టలయ్య గౌడ్, అధికార ప్రతినిధులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర,ఆవుల వెంకట్ యాదవ్, గోపి రజక, సంగెం రమేశ్వర్ నేత, కోరంగి దుర్గా రాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాసులు, గోద మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు పెద్దవురా బ్రహ్మయ్య రజక, కొంపోజు నరహరి చారి, జక్కుల బాలరాజు యాదవ్, నక్క కాశినాథ్, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, పవన్ కుమార్, మరోజు రాజు చారి, నిమ్మల సత్యం, పెండం లక్ష్మణ్, వడ్డేపల్లి దశరథ సాగర్, మురళి చారి, దశరథ్ రజక, కైరంకొండ నర్సింగ్ రావు,కేశవ్ గంగపుత్ర గుండు వెంకటేశ్వర్లు,పిప్పరి లింబాద్రి అలాగే నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల డిమాండ్లను పరిష్కరించండి

- లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేస్తాం
- రాష్ట్ర అధ్యక్షులు జీ దామోదర్ రెడ్డి

తెలంగాణ బ్యూరో? ప్రతినిధి : ప్రభుత్వ పన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరింది. తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో త్వరలో ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ దామోదర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిందని, పెన్షనర్ల సమస్యలు, డిమాండ్ల పై రాష్ట్ర సంఘం ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించినా ఏ ఒక్క సమస్య పరిష్కరించుటకు ముందుకు రాక పోవడం దురదృష్ట కరం అన్నారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 8 వ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు జీ దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 7 న జరగవలసిన రాష్ట్ర స్థాయి ధర్నా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు హామీ మేరకు అదే విధంగా రాష్ట్ర జే ఏ సి స్టీరింగ్ కమిటీ మధ్యవర్తిత్వం మేరకు వాయిదా వేశామని, చీఫ్ సెక్రటరీ హామీ ఇచ్చి రెండు నెలలు పూర్తి అయినా ఈహెచ్ఎస్ నగదు రహిత హెల్త్ కార్డుల విషయం పరిష్కారం కానందున రాష్ట్ర స్థాయి ధర్నాను ఈ కార్యవర్గంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అన్నారు. పెన్షనర్ల సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ సి చంద్రశేఖర్ 2-7-




2025 నుండి 9-1-2026 వరకు జరిగిన రాష్ట్ర సంఘ కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. అదేవిధంగా ఆర్థిక నివేదికను రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పి పెంటయ్య ప్రవేశపెట్టారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఈ రెండు నివేదికలను చర్చించి ఆమోదించారు. ఈ కార్యవర్గ సమావేశం లో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. వీటిలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించుటకు అవసరమైన హెల్త్ కార్డులు కోసం రాష్ట్ర స్థాయి ధర్నా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే 2024 మార్చి తర్వాత పదవీవిరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏకమిత్తంలో విడుదల చేయాలి .3.పెండింగ్ లో ఉన్న ఐదు డీ ఆర్ లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి .రెండవ పి ఆర్ సీ నివేదికను వెంటనే తెప్పించి 2023 జూలై నుండి అమలు చేయాలి. 2020 పి ఆర్ సీ కాలానికి సంబంధించిన నిధులు విడుదల చేయాలి. 398 వేతనం తో పని చేసిన స్పెషల్ టీచర్స్ కి నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు విశ్వనాధం , రావెళ్ల సీతారామయ్య ,మోహన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,భాగ్యలక్ష్మి ,పైడిపల్లి శరత్ బాబు ,సూర్య ప్రకాశ్ రెడ్డి ,శ్యాం రావు ,గంగా రెడ్డి ,బక్కారెడ్డి , లక్ష్మీ నరసింహా రావు ,ప్రహ్లాద రావు ,ప్రభాకర్ ,విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి హన్మంతరావు వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజు సందర్భం గా శనివా రం మౌలాలికి చెందిన సీనియర్ నాయకుడు ఫరూక్ అలీ ఆయనను కలిసి జన్మదిన శుభాకా ంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మౌలాలి చౌరస్తాలో పారిశు ధ్య కార్మి కులకు దుస్తులు, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను మైనంపల్లి వాణి హన్మంత రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఇన్ ఛార్జ్ లక్ష్మి కాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమామహే శ్వరీ యాదవ్, సీనియర్ నాయకు లు సత్యనారాయణ, వెంకటేష్, భాగ్యరాణి, మైముదా బేగం, జాన్ బీ,షకిల్, సయ్యద్ సాధిక్ హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు

## గోనె సాల్మన్ రాజుకు కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

### ఓల్డ్ సిటీ ఎరియ పాస్టర్స్ డిమాండ్



చార్మినార్, మేజర్ న్యూస్: గోనె సాల్మన్ రాజుకు కార్పోరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని ఓల్డ్ సిటీ ఎరియ పాస్టర్స్ అధ్యక్షుడు రెవరెంట్ జయకుమర్ జక్కయ్యస్ అన్నారు. పాతబస్తీ రివర్సైడ్ క్రిస్టియన్ లైప్ చర్చ్ లో శనివారం ఓల్డ్ సిటీ ఎరియ పాస్టర్స్ సమావేశంలో గోనె సాల్మన్ రాజుకు కార్పోరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని తీర్మానించినట్లు ఆయన తెలిపారు. ర్రాష్టంలో క్రైస్తవుల ఎదుర్కొంటున్న సమస్యలపై అవగహన కలిగి పోరాటం చేసే వారికి మా పాస్టర్ సంఘం సహకరం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తు క్రైస్తవుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీస్తుకెళ్లి పరిష్కారించేందుకు గోనె సాల్మన్ రాజ్ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ సిటీ ఎరియ పాస్టర్స్ ఉప అధ్యక్షుడు జాన్ మిల్టన్ వినోద్. ప్రధాన కార్యదర్శి రెవరెంట్ బి.సాల్మన్. సంయుక్త కార్యదర్శి కెవరెంట్ అమర్ నాథ్. కోశాధికారి రెవరెంట్ యెజ్కేల్, సంఘం సభ్యులైన పాస్టర్లు ప్రవీణ్, యోనా. కె.చార్లెస్, ఉపేందర్, జెకర్యా, వెంకటయ్య, ఆదుర్నాడ్ జవహర్లాల్, బి.డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసుందాం – కదం తొక్కుదాం

## విశ్వకర్మల అభ్యున్నతికి ముందుకు సాగుదాం

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ :సమాజంలో వృత్తి పరంగా, ఉపాధి పరంగా, అధికార పరంగా ఎంతో నష్టపోయాం మన అభ్యున్నతిని పాలక వర్గాలు పట్టించుకోక పోవడ ంతో అన్ని విధాలుగా వెనుకబడ్డ విశ్వకర్మలం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్ర.ధాన కార్యదర్శి సంకోజు లింగాచారి ఆకాంక్షించారు. శనివారం ఆయన మాట్లాడు తూ విశ్వకర్మ ప్రజానీకానికి ముందుగా ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు ముగిసినా విశ్వకర్మలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎలాంటి అభ్యున్నతి జరగలేదన్నారు. అందుకోసం విశ్వకర్మలు ఏకతాటిపైకి వచ్చి హ క్కుల సాధన కోసం ముదుకు సాగాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో సాధ్య మైనంత మేర అవకాశామున్న చోట పోటీ చేసి గెలుపు దిశగా పయనించాలని, సమాజంలోని విశ్వకర్మలు మన వారి గెలుపు కోసం తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా సంకోజు లింగాచారి విజ్ఞప్తి చేశారు.

# తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

## రవీంద్ర భారతిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : సంక్రాంతి కేవలం పండుగ మాత్రమే కాదని తెలుగు సంస్కృతికి ప్రతీక అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామోదర్ గుప్తా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు తెలుగు సాంప్రదాయ నృత్యాలపై పిల్లలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళా సంస్థలను, కళాకారులను ప్రభుత్వమే ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం దేవస్థానం అసిస్టెంట్ పిఆర్ఓ డాక్టర్ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు నాగరికతను, సాంస్కృతిని పిల్లలకు తెలియజేయాలన్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంస్థ అధ్యక్షుడు లయన్ రమణారావు స్వాగతోపన్యాసం చేసిన సభలో ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ నాగుల సత్యం గౌడ్, ప్రముఖ నటి ఐశ్వర్య, సంగీత, నాట్య గురువులు డాక్టర్ పి. ఝాన్సీ రామ్ , ఆర్. సునీత, అంజన అద్దంకి, కవితా భారతి, వెంకట నిర్మల, మైత్రి తదితరులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా వనస్థలిపురం జాతి రత్న పురస్కార మహోత్సవం

### వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు వనస్థలి జాతి రత్న పురస్కారాల ప్రధానం

### ఆహుతులను ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసంక్రాంతి సంక్రాంతి సందర్భంగా శనివారం వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో యువ నేత, సామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టిడిపి కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత సారథ్యంలో వనస్థలిపురం భక్త సమాజం వారి నిర్వహణలో సంక్రాంతి సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు వనస్థలిపురం జాతి రత్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్దలను గౌరవించి సన్మానించి యువకులను ఆటల ద్వారా ప్రోత్సహించి బహుమతులిచ్చి రాబోవు తరాన్ని సంప్రదాయ కళలలో నైపుణ్యాన్ని పెంచడం కోసం సంప్రదాయ కూచిపూడి నృత్యాలతో కార్యక్రమం పెద్దతరం, నవతరం,యువతరం కలిసి మూడు తరాల సమన్వయంగా సాగింది. ముందుగా మువ్వ బాబూరావు భక్తి పాటలతో కార్యక్రమం ప్రారంభమయింది. తదుపరి సందేశాత్మమైన ఫిలిమ్స్ ప్రజెంటేషన్ జరిపి, చిన్నారులచే కూచిపూడి నృత్యం ప్రదర్శనలు ఆహుతులను, సన్మాన గ్రహీతలను, అతిథులను అలరించాయి. తదుపరి వ్యాఖ్యాతగా వ్యవహరించిన వి. సూర్యప్రకాష్ వనస్థలిపురం భక్త సమాజం తరుపున సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేతను వేదిక మీదకు ఆహ్వానించి ఆ తరువాత గౌరవ అతిథులను అందరిని వేదిక మీదకు ఆహ్వానించారు. 18 మంది వివిధ రంగాల ప్రముఖ పురస్కార గ్రహీతలను గౌరవ అతిథుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించి వారికి వనస్థలి జాతి రత్నాల బిరుదు ప్రధానం చేసి, యువకులచే ఆటలాడించి విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. పురస్కార గ్రహీతలకు, గౌరవ అతిథులకు వేద పండితుల చేత ఆశీర్వచనం చెప్పించి రాబోవు సంక్రాంతి ఆనందంగా ఉత్తరాన పుణ్యకాలంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేద పండితులు ఆశీర్వదిస్తు కార్యక్రమం ఆద్యంతం జనాకర్షణగా, ఆధ్యాత్మికంఆ సాగింది. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, పింగళి సాంబశివరావు, సిహెచ్. మంగపతిరావు, శ్రీమతి జి.ని లత, శ్రీమతి ఎంపి ఎన్ వర్ధని, ఎం. సత్యనారాయణ, విపికె బసవయ్య, పి. గోపాల్‌రెడ్డి, గద్దె విజయ్‌నేతలు గౌరవ అతిథులుగా పాల్గొని వీరి చేతుల మీదుగా వనస్థలి జాతి రత్న పురస్కారాలు అందజేశారు. పురస్కారాలు పొందిన వారిలో డాక్టర్ పి.టి.జి. వి రంగాచార్యులు, శ్రీ మతి రుక్మిణి నాగేశ్వర్‌రావు, శ్రీ మతి పర్వత వర్ధిని, జడ్జి కృష్ణమూర్తి, యం.ఎస్.కె ప్రభు, బిడిఎల్ సత్యనారాయణ, నూకల ప్రభాకర్‌శర్మ, పివికె సోమయాజులు, పి. కృష్ణాదిశేషు, వేముల జయరాములు, ఈమని కృష్ణారావు, డాక్టర్ సిరిపురపు అప్పారావు, జి. కూర్మారావు, లగిశెట్టి బాలేశ్వర్, అల్లాడి పరమేశ్వర్, జి.బి గౌడ్, ఏ. వెంకటకృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్ బెల్లి వీరందరిని గౌరవ అతిథులు ఘనంగా మెమొంటోలతో, శాలువాలతో సత్కరించి వనస్థలి జాతి రత్న పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సచివాలయనగర్ కాలనీ సభ్యులు, ఎన్జీఓస్‌కాలనీ సభ్యులు, వివిధ కాలనీల వాసులు, వనస్థలిపుం ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత ను అతిథులు, ప్రముఖులు అభినందించి వనస్థలిపురం భక్త సమాజం మరింత మంచి ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని వక్తలందరూ సూచించారు. ఇంతమంది పెద్దలను సన్మానించి సత్కరించే కార్యక్రమం వనస్థలిపురంలో ఇంత పెద్ద ఎత్తున జరగడం ఇదే మొదటిదని ఈ సందర్బంగా వక్తలంతా అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అందరికి, వచ్చిన వారందరికి గౌరవ అతిథులకు, పురస్కార గ్రహీతలకు, మీడియా ప్రతినిధులకు వనస్థలిపురం భక్త సమాజం తరుపున సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు తెలుపుతు ఇంత మంచి కార్యక్రమాన్ని అందించడానికి సహకరించిన సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత దంపతులను ప్రత్యేకంగా సన్మానించారు.



# మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేద్దాం

### బిసిల సత్తా చాటుదాం

### రాజ్యాధికారం దిశగా ముందుకు సాగుదాం

**అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ బిసిలను మోసం చేసిందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు దాటినా కూడా బిసిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, అందుకోసం రాజ్యాధికార సాధన దిశలో భాగంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిసిలు పోటీ చేసి ఎక్కడికక్కడ మన ఓట్లు మనమే వేసు కోవాలని, బిసిలు ఎక్కడ పోటీచేసినా, పార్టీ ఏదైనా సరే బిసి అభ్యర్ధులను గెలిపించుకోవాలని ఈ సందర్బంగా జగన్నాదం పిలుపునిచ్చారు.

# నిరుపేద పిల్లలకు అల్పాహారం



వనస్థలిపురం,మేజన్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నిరుపేద పిల్లలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ కృష్ణ గోపాల్ సేవా సమితి నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈసి సభ్యులు సిద్దార్ధ్ పాల్చం, సునీల్, సురేష్, సంజయ్, ధన్నావత్ పాల్గొన్నారు.

# యాదవ్ సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి ఆహ్వానం

### డా. అజయ్ కుమార్ యాదవ్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన యాదవ్ విజన్ సంస్థ ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః యాదవ్ విజన్ మీడియా సంస్థ ఆధ్వర్యలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక యాదవ్ సర్పం చుల సన్మాన కార్యక్రమం - కెవై విజన్ యాప్ లాంచింగ్ కార్యక్రమానికి రావాలంటు యాదవ్ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ను నిర్వహణ కమిటి సభ్యులు చానెల్ మేనేజింగ్ డైరెక్టర్ చెట్టుకింది కిరణ్‌కుమార్ యాదవ్, రామారావు యాదవ్, నక్క మహేష్ యాదవ్‌లె కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా గెలుపొందిన యాదవ్ సర్పంచుల అందరు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంగ్ అండ్ డైనమిక్ అడ్వకేట్ దాసరి కార్తీక్‌యాదవ్ పాల్గొన్నారు.



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజు సందర్భంగా శనివారం మెదక్ వెళ్లి ఆయనను మౌలాలికి చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బర్త్ డే విషెస్ తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు మంద భాస్కర్, భాగ్యరాణి, షేక్ జాన్ బీ, పద్మ సునీత, కాసీంబీ, అనిత తదితరులు ఉన్నారు
**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# శ్రీ చైతన్య కళాశాలలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు....

### పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్




కొండాపూర్,మేజర్ న్యూస్ : విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా శ్రీ చైతన్య కళాశాల ఆవరణంలో సత్యనారాయణ సేవ సమితి సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థులపై చదువు ఒత్తిడి లేకుండా క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల వైపు కూడా ప్రోత్సహించాలని సూచించారు. విద్య ఒక్కటే మన గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని నిలబెడుతుందని పేర్కొన్నారు. మన సాంప్రదాయాలను పాటిస్తూ, సమాజంలో పెద్దల పట్ల గౌరవం గా నడుచుకోవాలని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లుగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా విద్యార్థులు ముందుకు సాగాలని, తద్వారా తెలంగాణ కీర్తిని పెంచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన చీఖ× విభాగం అధ్యక్షుడు చంద్ర మౌలిని, అలాగే సహకరించిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ యాజమాన్యాన్ని అనిల్ కుమార్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందన బహుమతులు అందజేయగా, మొదటి ఐదు ఉత్తమ ముగ్గులకు నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు సాహితి, మహేష్, సామెల్ కార్తీక్, విద్యార్థి నాయకులు లవన్, వినయ్, ఇమ్రాన్, జగదీష్, దిలీప్, ఆజాం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశం

### ఏఆశయాల రాజకీయ నిర్మాణంపై విస్తృత చర్చ



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన వృత్తిపర నిపుణులు పాల్గొని ఆశయాల రాజకీయ నిర్మాణం అంశంపై లోతైన చర్చలు జరిపారు. ప్రతి పౌరుడికి గౌరవం, అవకాశాలు, ఆశ అందే విధంగా ప్రజా విధానాలను రూపొందించాల్సిన అవసరాన్ని నేతలు ప్రస్తావించారు.

సమావేశానికి సంస్థ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి అధ్యక్షత వహించారు. హక్కుల ఆధారిత, సమగ్రతతో కూడిన ప్రజా విధానాల బలోపేతం, భవిష్యత్ దృష్టితో విధాన రూపకల్పనపై చర్చలు జరిగాయి. రెండు వేల ఇరవై ఐదు సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల సమీక్ష అనంతరం, రెండు వేల ఇరవై ఆరు కార్యాచరణ ప్రణాళికలు, ప్రాధాన్యతలను ఖరారు చేశారు. రాజకీయ, విధాన పరమైన రంగాల్లో వృత్తిపర నైపుణ్యాల సమర్థ వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

ఆర్థిక, రాజస్వ విధానాలు, ప్రజారోగ్యం, విద్యా పరిశోధనలు, డిజిటల్ పాలన, సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, చట్టపర సేవలు, క్రీడలు, పౌర సమాజ భాగస్వామ్యం, సామాజిక సమగ్రత, ఆర్థిక బాధ్యత, గిగ్ కార్మిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ, కళలు--సంస్కృతి వంటి అంశాలపై విభాగాల వారీగా చర్చలు జరిగాయి.

కీలక ప్రసంగంలో ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ, సంక్షేమానికి పరిమితం కాకుండా ప్రజల ఆశయాలు నెరవేరే రాజకీయాల అవసరాన్ని వివరించారు. సంస్థలు ప్రజలను శక్తివంతం చేయాలి, మార్కెట్లు న్యాయంగా ఉండాలి, పని గౌరవప్రదంగా ఉండాలి, వృద్ధి సమగ్రంగా జరగాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి గిల్లెల్లా మాట్లాడుతూ, నిజాయితీ, ఆధారాలతో కూడిన విధాన రూపకల్పనలో వృత్తిపర నిపుణుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజాకేంద్రిత రాజకీయాలకు వృత్తిపర ప్రతిభను అనుసంధానించడమే లక్ష్యమని తెలిపారు.

ముఖ్య అతిథిగా తెలంగాణ మంత్రివర్గ సభ్యుడు మొహమ్మద్ అజారుద్దీన్ హాజరై, నాయకత్వం, పాలన, సమగ్ర అభివృద్ధిపై అభిప్రాయాలు వెల్లడించారు. ప్రశ్నోత్తర కార్యక్రమంలో నిపుణులతో చర్చించారు.

ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఖాలిద్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ జాన్ పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. కేరళలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన సభ్యులు తమ అనుభవాలను వెల్లడించారు.

వృత్తిపర జ్ఞానం ఆధారంగా ప్రజాస్వామ్యబద్ధమైన, సమానత్వంతో కూడిన రాజకీయాలను నిర్మించేందుకు సంస్థ కట్టుబడి ఉందని జాతీయ కార్యవర్గం స్పష్టం చేసింది.

# పి.డి.ఎస్.యూ రాష్ట్ర నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### రాష్ట్ర అధ్యక్షులుగా పి.మహేష్, ప్రధాన కార్యదర్శిగా పోడపంగి నాగరాజు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7 తేదీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీకి నూతన అధ్యక్షులుగా: పి.మహేష్ , ప్రధాన కార్యదర్శిగా పోడపంగి నాగరాజు , ఉపాధ్యక్షులుగా బోనగిరి మధు (మహబూబాబాద్),జన్నారాపు రాజేశ్వర్ (నిజామాబాద్),డి.శ్రీకాంత్ (మంచిర్యాల), సందీప్ (సంగారెడ్డి) కే.శ్రీనివాస్( హైదరాబాద్) కె.రానా ప్రతాప్ (కరీంనగర్).సహాయ కార్యదర్శిగా: ఆర్.గౌతమ్ కుమార్ (నిజామాబాద్), జి.మస్తాన్ ( ఖమ్మం), జగజంపుల తిరుపతి (ఆసిఫాబాద్),మంద నవీన్ (హైదరాబాద్), దీపాలక్ష్మి (ఆదిలాబాద్),గుర్రం అజయ్ (వరంగల్). కోశాధికారి: డి.ప్రణయ్ కుమార్ (భద్రాద్రి కొత్తగూడెం) తో పాటు మొత్తం 31 మంది తో నూతన కమిటీ ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మహేష్, పొడపంగి నాగరాజులు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మంద నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం గౌతం, ఝాన్సీ, ౹ాణుఖ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు యశ్వంత్ రెడ్డి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

### కెవై విజన్ ఆప్ లాంచింగ్ ప్రోగ్రాంకు ఆహ్వానం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయాదవ విజన్ మీడియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక యాదవ సర్పంచుల సన్మాన కార్యక్రమం – కెవై విజన్ ఆప్ లాంచింగ్ కార్యక్రమానికి హాజరు కావాలని యాదవ జెఏసి చైర్మన్ డా. దాసరి అజయ్‌కుమార్ యాదవ్‌ను యాదవ విజన్ మీడియా సంస్థ ప్రతినిధులు ఆహ్వానించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ సన్మాన కార్యక్రమానికి యాదవ సంఘాల ప్రతినిధులు, యాదవ సంఘాల సభ్యులు పాల్గొనాలని ఈ సందర్భంగా డా. అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు.



# కోలాహలంగా..మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుక




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు 60వ జన్మదిన వేడుకను శనివారం మల్కా జిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు కోలాహలంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు కార్పొరేటర్లు, సీనియర్ నాయకు లు హాజరై కేక్ కటింగ్ చేసి హ్యాపీ బర్త్ డే హన్మంతన్న అంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి,బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్,సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, జీఎన్ వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీని వాస్, మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని, వివిధ డివిజన్ ల అధ్యక్షులు నోరి సత్యమూర్తి, పోతుల వినోద్ యాదవ్,జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సయ్యద్ యూసుఫ్, సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, పిట్టల నాగరాజు, ఫరీద్, సయ్యద్ మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్, శ్రీరామ్, సంపత్ రావు,ఆశా, రోజా రమణి, పుష్పలత, శారద, చిత్ర గోకుల్, మైముదా బేగం, షేక్ జాన్ బీ, ఇస్తారీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమోటివ్ కియాలో ఆల్-న్యూ కియా సెల్టోస్ ఆవిష్కరణ

### వాహనాన్ని ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ నాగోల్ లోని ఆటోమోటివ్ కియా షోరూమ్‌లో ఆల్-న్యూ కియా సెల్టోస్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు, మల్కాజ్‌గిరి ఎంపీ, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్ హాజరై వాహనాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమం లో ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ, “భారతదేశంలో కియా యొక్క అతిపెద్ద భాగస్వామి అయిన ఆటోమోటివ్ కియా నిలవడం, మా పరిమాణం, నాణ్యత కస్టమర్ కేంద్రిత దృక్పథంపై మా దీర్ఘకాలిక నిబద్ధతను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ప్రపంచ స్థాయి ఉత్పత్తులు ఎల్లప్పుడూ ఉత్తమ శ్రేణి యాజమాన్య అనుభవాన్ని మా వినియోగదారులకు అందించడంపై ఏఎంపిఎల్ గ్రూప్ నిరంతరం దృష్టి సారిస్తోంది. గ్లోబల్ కే3 ప్లాట్ ఫారమ్, ఆకర్షణీయమైన డిజైన్, ఆధునిక భద్రతా డిజిటల్ ఫీచర్లతో కూడిన ఆల్-న్యూ సెల్టోస్ ఈ ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉంది.”బిగ్గర్, బోల్డర్ ప్రోగ్రెసివ్ డిజైన్‌తో రూపొందిన ఈ మిడ్-ఎస్యూవీ, భారతదేశం లో తొలిసారిగా ప్రవేశపెట్టిన కియా గ్లోబల్ కె3 ప్లాట్ ఫాంపై నిర్మించబడింది. సెగ్మెంట్‌లో ముందంజలో ఉన్న పరిమాణాలు, కియా ‘ఆపోజిట్ యునైటెడ్డ డిజైన్ తత్వం, 30 అంగుళాల ట్రినిటీ పానోరమిక్ డిస్‌ప్లే, ప్రీమియం బోస్ ఆడియో అడస్ లెవల్ 2 భద్రతా ఫీచర్లు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.10.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులోకి వచ్చిన ఆల్-న్యూ కియా సెల్టోస్, ఆధునిక టెక్నాలజీతో పాటు మెరుగైన భద్రత, ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే వినియోగదారులను ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.

# వ్యక్తి సూసైడ్

హయత్ నగర్, మేజర్ న్యూస్: వ్యక్తి సూసైడ్ చేసుకున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ సహభావన్ టౌన్షిప్ లో నివాసం ఉంటున్న ఎల్లన్నగారి వడ్డీ రాజ్ కుమార్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. వయస్సు 40 సంవత్సరాలు నిండినా పెండ్లి కాకపోవడంతో మానసికంగా బాధపడుతున్నాడు. శుక్రవారం రాత్రి ఇంట్లో బెడ్ రూమ్ తలుపులు వేసుకొని పడుకున్నాడు. ఉదయం తన అన్న నాగరాజు తలుపులు ఎంత కొట్టిన తీయకపోవడంతో చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. రాజ్ కుమార్ అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# రోడ్డు భద్రత-ప్రమాదాల నివారణపై అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి

## నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రోడ్డు భద్రతలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయల్ డేవిస్,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా,రవాణా శాఖ ఉప కమిషనర్ రమేష్‌లతోకల్సి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్ పాల్గొని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం ఒక విభాగ బాధ్యతకాదని, అన్ని శాఖలు సమన్వయంతోకల్సి పనిచేసినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమన్నారు. నగరంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, తక్షణమే వాటిని సరిదిద్దడం చేపట్టాలని,అనుబంధ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. ఆధునిక బారికేడింగ్,డివైడర్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం ముఖ్యమని ఆయన చెప్పారు. నగరంలో పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించే చర్యలు ఎక్కువగా చేపట్టాలని ఆయన సూచించారు. నగరంలోని పనిచేయని వీధి దీపాలు నిరంతరం వెలిగేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని, లైటింగ్ వ్యవస్థ ప్రమాదాల నివారణలో ముఖ్య భాగమన్నారు. నగరంలో రోడ్లతోపాటు వీధి లైట్లు,రోడ్ల మరమ్మతు అంశాలకు సంబంధించి,చేపట్టిన పనులపై బల్దియాఅధికారులు ఈ సందర్భంగా వివరించారు. నగరంలో లేన్ మార్కింగ్ సుమారు 1687.76 కి.మీ.మేర పనులు పూర్తి అయినట్లు సంబంధిత అధికారులు వివరించారు. నగరంలో 4,585 జీబ్రా క్రాసింగ్‌లు,4,047 ట్రాన్స్‌వర్స్ బార్ మార్కింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని,రోడ్లమీద మార్కింగ్ సంబంధింత శాఖల అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేగ పరిమితులు,యూ టర్న్ సూచికలతోకూడిన 3,335 సైన్ బోర్డులను నగరంలో ఇప్పటికే అమర్చడం జరిగిందన్నారు. నగరంలో 212 కి.మీ. పొడవునా ఫుట్‌పాత్‌ల మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందని, మంజూరైన 23 ఫుట్ ఓవర్ బ్రిడ్జిల్లో 15 ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ జోన్ ప్రాంతీయ రవాణా అధికారి పురుషోత్తంరెడ్డి, ఆర్సీ ఆర్టీసి ఆర్.ఎం.సుధా పరిమళ, సహా యునిసెఫ్,ఆర్.అండ్ బి.,టి.జి.ఎస్.ఆర్టీసి.,ఎన్.హెచ్.ఏ.ఐ.,మోర్త్,ప్రతినిధులు,వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ కమీషనరేట్ రోడ్డు సేఫ్టీ అధికారి కె. మనోహర్‌కు వరుణ్ డెవలపర్స్ సిఎండి డాక్టర్ రమేష్ నాయుడు శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃరాచకొండ కమీషనరేట్ రోడ్ సేఫ్టీ డిసిపి కె.మనోహర్‌ను వరుణ్ డెవలపర్స్ సి.ఎం.డి డా. కె. రమేష్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిసిపికి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతు శాలువాతో సత్కరించారు. రోడ్డు బధ్రత విషయంలో పౌరులకు కీలకమైన, అమూల్యమైన సూచనలు సలహాలు ఇస్తు పౌరుల సుఖ ప్రయాణం సాగేలా చేస్తున్న మనోహర్ సేవలు హర్షణీయమని ఈ సందర్భంగా డా. రమేష్ నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో గత 8 సంవత్సరాలుగా మంచి సేవలు అందిస్తు గుడ్ విల్ సాధిస్తున్న రమేష్ నాయుడును డిసిపి అభినందించారు.

# సోమనాథ ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు

**ఫతేనగర్ శివాలయాల్లో ప్రత్యేక పూజలు**

**బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్**



బాలానగర్ మేజర్ న్యూస్: సోమనాథ ఆలయం విధ్వంసం అనంతరం పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమనాథ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఉన్న భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ సూచన మేరకు ఫతేనగర్ ప్రాంతంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు ధార్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమనాథ ఆలయ చరిత్ర, పునర్నిర్మాణ ప్రాముఖ్యతను ఆలయ నిర్వాహకులు భక్తులకు వివరించారు. అనేక దాడులు, విధ్వంసాల మధ్య నిలిచిన సోమనాథ ఆలయం దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాల్లో భజనలు, హోమాలు నిర్వహించడంతో పాటు దేశ శ్రేయస్సు, ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ మాట్లాడుతూ, సోమనాథ ఆలయ పునర్నిర్మాణం భారతీయ ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని, ఆ వారసత్వాన్ని తరతరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

# "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః "సూర్య" దిన పత్రిక హైదరాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాలండర్‌ను శనివారం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా మార్కెట్ కమిటీ (గ్రేడ్-1 సెక్రెటరి (ఎఫ్.ఏ.సి.) లావూరి శ్రీనివాస్‌తోకల్సి నూతన సంవత్సర క్యాలండర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక బి.సి.లను ఐకమత్యం చేయడంలో,బి.సి.ల హక్కుల సాధనకు ఎంతో పోరాటం చేస్తుందని,బడుగు,బలహీనవర్గాల ప్రజల ఆదరణను చూరగొన్న ఘనతకూడా సూర్య దినపత్రికకే దక్కిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి చేతులమీదుగా గత 19 ఏళ్ళ క్రితం సూర్య దినపత్రిను ప్రారంభించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో "సూర్య" దిన పత్రిక సిటీ స్టాఫ్ రిపోర్టర్ గోగికార్ శ్రీనివాస్‌జీ రమాకాంత్‌కూడ పాల్గొన్నారు.

# "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన ప్రముఖ సంఘ సేవకులు కొత్తపు శ్రీనివాసులురెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః "సూర్య" దిన పత్రిక హైదరాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాలండర్‌ను శనివారం న్యూ ఉస్మాన్‌గంజ్‌లోగల సాయిరాం ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో ప్రముఖ సంఘ సేవకులు,ట్రాన్స్‌పోర్ట్ యాజమాని కొత్తపు శ్రీనివాసులురెడ్డి చేతులమీదుగా లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తపు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా సూర్య దిన పత్రిక బడుగు,బలహీనవర్గాలకు అండగా నిలిచి,వారి హక్కుల సాధనకోసం ప్రత్యేకంగా దినపత్రికలో కథనాలు ప్రచురించి, అండగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో అప్పటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హాయంలోనే "సూర్య" దిన పత్రికను ప్రారంభించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అద్దల పాపిరెడ్డి,అన్నారెడ్డి,మల్లికార్జున్‌రెడ్డి,సి. చందు,బసప్ప,సుధీర్,మహేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో జంప్ రోప్ ఛాంపియన్లుగా తెలంగాణ క్రీడాకారులు

## 34 పతకాలతో రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు

కూకట్‌పల్లి మేజర్ న్యూస్: చెన్నైలో ఇటీవల నిర్వహించిన 22వ సబ్-జూనియర్ నేషనల్ జంప్ రోప్ ఛాంపియన్‌షిప్, 20వ ఫెడరేషన్ కప్ పోటీలలో తెలంగాణ క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఈ పోటీలలో తెలంగాణ జట్టు రికార్డు స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చింది. తెలంగాణ జంప్ రోప్ అసోసియేషన్ (టీ.జే.ఆర్.ఏ) జనరల్ సెక్రెటరీ మేసా రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణ, మార్గదర్శకత్వం లో పోటీలకు హాజరైన క్రీడాకారులు మొత్తం 14 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 12 కాంస్య పతకాలతో కలిపి 34 పతకాలు సాధించి జాతీయ వేదికపై తెలంగాణ పేరును గర్వకారణంగా నిలబెట్టారు.కఠోర శ్రమ, క్రమశిక్షణ, నిరంతర సాధనతో యువ క్రీడాకారులు ఈ విజయాలు సాధించారని మేసా రాజేంద్రప్రసాద్ తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ జంప్ రోప్ క్రీడాకారుల ప్రతిభకు ఇది నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులందరినీ తెలంగాణ జంప్ రోప్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేసా రాజేంద్రప్రసాద్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ తెలంగాణ క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.







# సారనాథ్‌లోని గౌతమ బుద్ధుడు విగ్రహాన్ని సందర్శించిన ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బీహార్ రాష్ట్రంలోగల సారనాథ్‌లోని గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి సందర్శించి,బుద్ధుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని సందర్శించిన వారిలో విజయలక్ష్మి,సునీత,రజినీలు ఉన్నారు.

# ఘనంగా మెగా సిటీ హైస్కూల్ వార్షికోత్సవం








హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ లోని మెగా సిటీ హైస్కూల్ వార్షికోత్సవాన్ని అంబర్పేట్ ప్రాంతంలోని ఎస్ ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను చాటే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హయత్ నగర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు జీవితంలో కీలకమని తెలిపారు. అతిథిగా పాల్గొన్న పి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే విజయాలు తప్పకుండా సాధిస్తారని అన్నారు. మెగా సిటీ హైస్కూల్ కార్యనిర్వాహక సంచాలకుడు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వాంగీన అభివృద్ధి కోసం పాఠశాల నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్యతో పాటు కళా సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఇతరులు పాల్గొన్నారు.

## రెడ్‌హిల్స్‌లోని ఎఫ్.టి.సిసిఐ. ఆడిటోరియంలో సైబర్ క్రైమ్ ఆవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీసు ఉన్నతాధికారులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రెడ్‌హిల్స్‌లోని ఎఫ్.టి.సి.సి.ఐ. ప్రాంగణంలో సైబర్ క్రైమ్ ఆవేర్‌నెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అదనపు కమీషనర్ శ్రీనివాసులు, సైబర్ క్రైమ్ డి.సి.పి. వి.అరవింద్‌బాబు,అబిడ్స్ డివిజన్ ఏ.సి.పి. ప్రవీణ్‌కుమార్,నాంపల్లి ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డి, అదనపు ఇన్‌స్పెక్టర్ కె. మహేష్, ఎస్.ఐ.లు సాయికుమార్, శాంతికుమార్,అదిల్ రియాజ్ ఖాన్, ఎం. సుమిత్రదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ మోసగాళ్ల బారినుంచి బయటపడేందుకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించి, ప్రజలకు సైబర్ మోసగాళ్ళ గురించి అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ జాబ్ స్కామ్స్,ఏ.పి.కె.లింక్స్,బెట్టింగ్ యాప్స్,లోన్ యాప్స్,మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్,క్రెడిట్ కార్డు స్కామ్,డిజిటల్ అరెస్టు స్కామ్, ఓ.టి.పి. ఫ్రాడ్‌ల గురించి ప్రజలకు వాస్తవాలను వివరించి, వారికి తగిన అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏవరైనా మీకు ఫోన్‌చేసి,ఓ.టి.పి.,పాస్‌వర్డ్స్,బ్యాంకింగ్ డిటైల్స్ వంటి విషయాలను ఏవరైనా అడిగితే, ఏవరికి చెప్పవద్దని,సైబర్ మోసగాళ్లు మిమ్మల్ని నిండా మోసగిస్తారని,ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని నగర అదనపు సి.పి.,డి.సి.పి.లు తెలిపారు.

## డ్రగ్స్ సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ డి.జి.పి. సందీప్ శాండిల్యా




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటప్పాచబుత్ర పోలీసులు శనివారం డ్రగ్స్-సైబర్ క్రైమ్ ఆవేర్‌నెస్ కార్యక్రమాన్ని జీర్రాలోని ఈక్రాకాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డు డి.జి.పి. సందీప్ శాండిల్య,ఏమ్మెల్సీ మహ్మద్ అజ్హరుద్దీన్,కార్వాన్‌కు చెందిన వివిధ పార్టీలకు చెందిన నేతలు,టప్పాచబుత్ర పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 10) త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు ఆమనగల్లు పట్టణంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఆమనగల్లు మునిసిపాలిటీ కి జరగబోయే రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ అయిన బ్రిలియంట్ పాఠశాలను శనివారం కమిషనర్ శంకర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకన్న, ఇంచార్జీ మేనేజర్ ఆంజనేయులు, సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 10): చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేపిఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. కొందుర్గు మండలం క్రీడలకు కేంద్రంగా మారుతుందని, ప్రతి సంవత్సరం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్లను నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని, ఈ సందర్భంగా ఆయా టోర్నమెంట్ల నిర్వాహకులను అభినందించారు. కొందుర్గు మండల కేంద్రంలో స్టేడియం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు రాగానే, వెంటనే షాద్‌నగర్, కొందుర్గులలో స్టేడియంలు మంజూరు చేయించడం జరిగిందని, షాద్‌నగర్ పట్టణంలో స్టేడియం పనులు పూర్తి అవుతున్నాయని, కొందుర్గులో కూడా స్టేడియం నిర్మాణం కోసం భూమి ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని, స్టేడియం కోసం అన్ని పార్టీల వారు సహకరించారని అన్నారు. రాజకీయాలలో పదవులు వచ్చాకా, ప్రజలకు అణిగిమణిగి ఉండాలని, ఎన్నికల వరకే రాజకీయాలని, గెలిచిన తరువాత పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. కొందుర్గు మండల కేంద్రంలోని బాలికల ప్రాథమికొన్నత పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని కోరారని, ఒకే సంవత్సరంలో 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ కాదని, ప్రతి సంవత్సరం ఒక తరగతి చొప్పున 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ అవుతుందని, కొందుర్గు సర్పంచ్ కొన్ని పనులు కావాలని అడిగారని, గ్రామ సభ పెట్టుకొని చర్చించి, నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారని, ఈ విషయం గురించి ఒక వినతి పత్రాన్ని అందజేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ...క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని అన్నారు. కార్యక్రమంలో కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, ఉపసర్పంచ్ సి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏ కృష్ణారెడ్డి, వివిధ పార్టీల నాయకులు దామోదర్‌రెడ్డి, కెకె కృష్ణ, రాజేష్ పటేల్,కావలి యాదయ్య, పురుషోత్తంరెడ్డి, రామకృష్ణ, కె రాములు గౌడ్, బి నరేందర్, ఆర్ సుందర్, సి కృష్ణయ్య, రాయికంటి రామస్వామి, జి జగదీశ్వర్‌గౌడ్, జిబి కృష్ణ, ముత్యాలు, జి విజయ్‌కుమార్, ప్రశాంత్ గౌడ్, రఘునాథ్‌గౌడ్, చిన్నరాజు గౌడ్, కె రవికుమార్, కె ప్రవీణ్, కె నరేష్, జె భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సుమధుర స్వరాభిషేకం: కావ్యా రెడ్డి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కావ్య రెడ్డి మ్యూజికల్ వరల్డ్ నిర్వాహకులు కావ్య రెడ్డి ఆధ్వర్యంలో సినీ మధుర గీతాలాపన త్యాగరాయ గానసభలో జరిగింది.విజయేందర్ రెడ్డి-కావ్యారెడ్డి శ్రీనివాస్ పద్మావతిలక్ష్మీ ప్రియ శ్రీ హరినాథ్ హనుమంత్ రెడ్డి రాంగోపాల్ శ్రీహరి సురేష్ నారాయణ రావు రాగరేఖ వాసు రాజశేఖర్ గిరి- పాటలను పాడారు.ముఖ్య అతిథిగా వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ అధినేత బింగి నరేందర్ గౌడ్‌వంశీ సంస్థల అదినేత డా. వంశీ రామరాజు హాజరై కావ్యారెడ్డి దంపతులను గాయనీ గాయకులను అభినందించారు.పట్టి తెచ్చానులే పండు వన్నెలను..మనసున సెగలెగేసే ఏ మాయో వెలుపల చలి కరిసే..కదిలే కాలమా..కాలమిలా ఆగిపోని...తదితర పాటలను పాడారు.హిందీ పాటలను కూడా ఆలపించారు.వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహించిన కావ్యారెడ్డిని బింగి నరేందర్ గౌడ్ అభినందించారు.టీచర్ గా కావ్యారెడ్డి ప్రతిభావంతులు అన్నారు.పాఠాలను చెబుతూ పాటల్లోనూ రాణిస్తున్న కావ్యారెడ్డిని బింగి అభినందించారు.అమర గాయకులను సజీవం చేస్తున్నది నీటితరం గాయానీ గాయకులే అని బింగి పేర్కొన్నారు.

# హయత్ నగర్‌లో భారీగా ట్రాఫిక్ జాం






హయత్ నగర్, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు వెళ్లే ప్రజలతో పాటు వాహనాల రద్దీ కూడా ఎక్కువ కావడంతో హయత్ నగర్ గుండా వెళ్లే విజయవాడ హైవే పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. రెండు మూడు రోజులుగా ఆంధ్రాకు వెళ్లే వాహనాలతో హయత్ నగర్ లో రోడ్డంతా రద్దీగా మారింది. శనివారం ట్రాఫిక్ క్లియర్ కోసం అధికారులు హయత్ నగర్ లోని బస్ స్టాప్ వద్ద అన్న తోపుడుబండ్లు, ఇతర దుకాణాలను తీసివేయించారు. అయినా ఒకటి నుంచి రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతోంది. సంక్రాంతి సందర్భంగా ఆంధ్ర ప్రాంతాల్లో జరుగుతున్న కోడిపందాలకు శివారు ప్రాంతమైన హయత్ నగర్ నుంచి కూడా పలువురు అక్కడికి వెళుతున్నట్లు సమాచారం. దీంతో విజయవాడ హైవే రద్దీగా మారిందని చెప్పవచ్చు.



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును శనివారం మల్కాజిగిరికి చెందిన సీనియర్ నేత చింతల్ మల్లేష్ గౌడ్, శోభన్ బాబు ముదిరాజ్, నాగరాజు, వెంకటేష్ తదితరులు కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు -మల్కాజిగిరి, మేజర్ న్యూస్